Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 177 విశాఖపట్నం, 25 ఏప్రిల్ 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## వైసీపీ ప్రభుత్వ అవినీతిపై రాజ్ నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు



కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇవాళ విశాఖపట్నంలో మేధావుల సదస్సుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ లో స్పందిస్తూ, వైసీపీ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు.

వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. అధికార వైసీపీ భూకబ్జాలకు పాల్పడుతోందని, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తేనే ఈ భూదందాలకు అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు.

బీజేపీ ఒక జాతీయ పార్టీ అయినప్పటికీ, ఏపీలో పరిస్థితుల దృష్ట్యా ఒక జూనియర్ పార్టీగా పొత్తులో ఉండేందుకు అంగీకరించామని రాజ్ నాథ్ సింగ్ వివరించారు. వైసీపీ అవినీతిపూరిత, తప్పుడు పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ కు విముక్తి కలిగించేందుకే తాము పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు.

ఏపీలో లాండ్ మాఫియా, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, మిల్లర్ మాఫియా రాజ్యమేలుతున్నాయని వెల్లడించారు. దోచుకున్న డబ్బంతా ఎవరి జేబులోకి పోతోంది? అని ప్రశ్నించారు. త్వరలోనే ఈ దందాలన్నీ బట్టబయలవుతాయి అని అన్నారు.

"వైసీపీ ప్రభుత్వ ఖజానా ఎప్పుడూ ఖాళీగానే ఉంటోంది. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ అప్పు ఎంతో తెలుసా... రూ.13.5 లక్షల కోట్లు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పన్ను పెంచేసింది. నేడు ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఒక్కరి తలపై రూ.2 లక్షల అప్పు ఉంది. సాంస్కృతిక, పారిశ్రామిక, వాణిజ్య రాజధానిగా వెలుగొందుతున్న విశాఖ నగరం ఇవాళ అంతర్జాతీయ డ్రగ్స్ పంపిణీకి గమ్యస్థానంగా మారింది... ఇది చాలా దురదృష్టకరం.

ఇక, పోలవరం

(మిగతా 2లో)

## అప్పులు తెచ్చి బటన్ నొక్కడం గొప్ప కాదు: చంద్రబాబు

శ్రీకాకుళం: ప్రజల జీవితాలతో చెలగాటమాడిన జలగ.. సైకో జగన్ అని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. శ్రీకాకుళంలో మహిళలతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. ప్రజల జీవితాలను తలకిందులు చేసిన దద్దమ్మ ప్రభుత్వమిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు తెదేపా పుట్టినిల్లు అని చెప్పారు. తాను మొదటి నుంచి మహిళా పక్షపాతినని తెలిపారు. మీ కుటుంబాలకు పెద్దకొడుకులా సేవ చేస్తానన్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని వివరించారు.

"ఎన్నికలకు నేటి నుంచి 19 రోజులు మాత్రమే ఉంది. మే 13న వైకాపాకు దిమ్మతిరిగే తీర్పు ఇవ్వాలి. ఆ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయాలి. అసమర్థ చేతకాని ప్రభుత్వంలో అన్నీ ఇబ్బందులే.



సమర్థ ప్రభుత్వం, నాయకత్వం ఉంటేనే మీ జీవితాలు బాగుపడతాయి. మేం అధికారంలోకి వచ్చాక 'అమ్మకు వందనం' కింద ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇస్తాం. ఆడబిడ్డలను లక్షాధికారులను చేయడమే నా లక్ష్యం. ప్రతి

(మిగతా 2లో)

## వైఎస్‌ఆర్‌ను తిట్టిన బొత్స.. జగన్‌కు తండ్రి సమానులా?: షర్మిల



అమరావతి: మంత్రి బొత్స సత్యనారాయణ తనకు తండ్రి సమానులంటూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై బొత్స ఎన్నో విమర్శలు చేశారని గుర్తు చేశారు.

"అసెంబ్లీలో వైఎస్‌ఆర్‌ను బొత్స సత్యనారాయణ తిట్టారు.. తాగుబోతు అన్నారు. జగన్‌కు ఉరిశిక్ష వేయాలని వ్యాఖ్యానించారు. విజయమ్మను సైతం అవమాన పరిచారు. అలాంటి బొత్స జగన్‌కు తండ్రి సమానులు అయ్యారు. జగన్ కేబినెట్‌లో ఉన్నవాళ్లంతా వైఎస్‌ఆర్‌ను తిట్టినవాళ్లే. వాళ్లంతా అతడికి తండ్రులు, అక్కలు, చెల్లెళ్లు. నిజంగా ఆయన కోసం పనిచేసిన వాళ్లు మాత్రం ఏమీ కారు. ఆయన కోసమే పనిచేసి గొడ్డలి పోటుకు గురైన వాళ్లూ ఏమీ కారు. వైఎస్‌ఆర్‌సీపీ పార్టీలో వైఎస్‌ఆర్ లేరు. వై అంటే వైవీ సుబ్బారెడ్డి.. ఎస్ అంటే సాయిరెడ్డి.. ఆర్ అంటే రామకృష్ణారెడ్డి" అని షర్మిల వ్యాఖ్యానించారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఆక్షేపించిన మోదీ

వారసత్వ పన్ను గురించి కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ.. ఈ వ్యాఖ్యలపై స్పందించారు. చనిపోయిన వ్యక్తుల ఆస్తుల్నీ కాంగ్రెస్ దోచుకుంటుందని తీవ్రంగా విమర్శించారు.

"మధ్య తరగతి ప్రజలపై మరిన్ని పన్నులు విధించాలని కొంత కాలం క్రితం యువరాజు, రాజ కుటుంబం సలహాదారు చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ వారసత్వ పన్ను విధించడం గురించి మాట్లాడుతోంది. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా పొందిన సంపదపై పన్ను విధించాలని చెప్తోంది. మీరు చెమటోడ్చి కూడబెట్టిన సంపద.. మీ పిల్లలకు లభించదు. వ్యక్తులు బతికి ఉన్నప్పుడే కాకుండా



మరణించిన తర్వాత కూడా వారి సొమ్మును దోచుకోవడం ఒక్కటే కాంగ్రెస్ సూత్రంలా ఉంది" అని మోదీ ధ్వజమెత్తారు. "కాంగ్రెస్ పార్టీ.. వారి పూర్వీకుల ఆస్తి అని ఆ వ్యక్తులు (గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి) భావిస్తున్నారు. దానిని వారి పిల్లలకు అందించారు. కానీ భారతీయులు తమ ఆస్తుల్ని పిల్లలకు ఇవ్వడానికి మాత్రం వారు ఇష్టపడట్లేదు" అని దుయ్యబట్టారు.

దీనికిముందు పిట్రోడా మాట్లాడుతూ.."అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం.. ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే.. ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55 శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉంది" అని అన్నారు. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో హస్తం పార్టీ స్పందించింది. అదంతా ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇచ్చుకుంది.


## ఉత్తర భారతీయుల ఓట్లను పట్టించుకోని పార్టీలు



అవంతి శ్రీనివాసరావు



గంటా శ్రీనివాసరావు



గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో అనేక సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల నుండి వచ్చి స్థిరపడిన ఉత్తరభారత ప్రాంత ఓటర్ల సంఖ్య దాదాపు లక్ష వరకు ఉంటుంది. వీరిలో రైల్వేలో పనిచేసి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలలో పనిచేసి రిటైరైన వారు, నేవీ, డాక్‌యార్డు, షిప్‌యార్డు వంటి కేంద్రప్రభుత్వ సంస్థలలో పనిచేసి రిటైరైన వారు అధికంగా ఉన్నారు. వీరు కాకుండా వ్యాపారంలో, పారిశ్రామిక రంగంలో స్థిరపడిన రాజస్థానీయులు, బీహారీలు, ఒడిషా ప్రాంతీయులు కూడా అధికంగానే ఉన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణ సమయంలో వివిధ కంపెనీల ద్వారా ఇక్కడికి వచ్చిన బీహారీలు, మధ్యప్రదేశ్‌కు చెందిన వారు ఆయా పనుల అనంతరం ఇక్కడే స్థిరపడిపోయారు.

పంజాబీల సంఖ్యకు గురుద్వారా పెద్ద నిదర్శనంగా నిలుస్తుంది. అలాగే రాజస్థానీ సాంస్కృతిక మండలి సభ్యుల సంఖ్య పదివేల వరకు ఉంది. ఆటోనగర్ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న ఉత్తర భారతీయులు కూడా అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

విశాఖ లోక్‌సభ స్థానానికి పోటీపడుతున్న ప్రధాన అభ్యర్థులు తెలుగుదేశం తరపున ఎంపీ శ్రీ భరత్, వైఎస్సార్‌సీపీ తరపున బొత్స ఝాన్సీలక్ష్మి ఈ ఉత్తర భారతీయుల ఓట్ల విషయంలో ఆసక్తికరంగా లేదని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ఉత్తర భారతీయులు చెబుతున్నారు. సాధారణంగా వీరంతా శాసనసభ్యులతో కాకుండా లోక్‌సభ సభ్యులతోనే స్నేహసంబంధాలు పెంపొందించుకోవడానికి ఆసక్తిచూపిస్తారు. గడచిన మూడేళ్లలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు దాదాపుగా లక్షమంది ఉత్తర భారతీయుల్నీ కలిసి వారందరితో సత్‌సంబంధాలు ఏర్పాటు చేసుకున్నారు. విశాఖ లోక్‌సభకు ఆయన పోటీ చేస్తారని, జీవీఎల్ అందరికీ అందుబాటులో ఉంటారని నగరంలోని ఉత్తర భారతీయులు ఎంతగానో ఆశపడ్డారు. ఈ నాటికీ ఆయన కార్యాలయం ప్రతీరోజు ఉత్తర భారతీయ సందర్శకులతో కిటకిటలాడుతూనే ఉంది. ఇక ఎన్నికల విషయానికి వచ్చినట్లయితే అత్యధికంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గ ప్రాంతంలో ఉత్తర భారతీయ ఓటర్లు నివసిస్తున్నారు. ఉత్తరం తూర్పులో కూడా వీరి సంఖ్య గణనీయంగానే ఉంది. ముఖ్యంగా ఒడిషా ఓటర్లు ఎంవీవీ సత్యనారాయణతో ఎక్కువ అనుబంధంగా ఉంటున్నారు.

రాజకీయ నాయకుల ప్రచార తీరు ఈసారి గతంలో జరిగిన ఎన్నికల కంటే భిన్నంగా ఉంది. అభ్యర్థులు ఇంకా తమ గెలుపుపై విశ్వాసం సాధించలేకపోతున్నారు. ప్రతీ నియోజకవర్గంలోను పోరు హోరాహోరీగా ఉంది. గతంలో ప్రాంతీయ నాయకులపై ఆయా రాజకీయ పార్టీలు ఆధారపడి వారి ద్వారా ఓటర్లను ఆకర్షించేవారు. ప్రస్తుతం ఆయా స్థానిక నాయకులకు ఓటర్లలో అంతగా పలుకుబడి కానరావడం లేదు. ఓటర్లు నేరుగా తమతమ అభ్యర్థులపై అవగాహన పెంపొందించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎవరు అందుబాటులో ఉంటారు? ఎవరు ప్రజల కోసం పనిచేస్తారు? ఎవరు స్వార్థపరులు? ఎవరు దొంగలు? ఎవరు కేవలం వ్యాపార దృష్టితో రాజకీయాలు చేస్తున్నారు? ఎవరు సౌమ్యులు, ఎవరు అహంభావులు వంటి చర్చ ప్రధానంగా జరుగుతోంది.

విశాఖలో పాత నాయకుల ప్రాబల్యమే అధికంగా ఉంది. విశాఖపట్నం తూర్పు నుండి వెలగపూడి రామకృష్ణబాబు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నాల్గవసారి బరిలో నిలిచారు. ఆయనపై వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పార్లమెంట్ మాజీ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ పోటీలో ఉన్నారు.



శ్రీ భరత్




బొత్స ఝాన్సీ లక్ష్మి

అలాగే పశ్చిమ నియోజకవర్గం నుండి టీడీపీ తరపున సీనియర్ ఎమ్మెల్యే గణబాబు నిలవగా వైఎస్సార్ తరపున కొత్త అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పోరాడుతున్నారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో సీనియర్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో ప్రధాన ప్రత్యర్థిగా జనసేన నుండి మాజీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ బరిలో ఉన్నారు. ఉత్తరం విషయానికి వస్తే ఇక్కడ త్రిముఖ పోరు జరుగుతోంది. వైఎస్సార్ సీపీ తరపున గత ఎన్నికలలో ఓటమి పాలైన కె.కె.రాజు, బీజేపీ తరపున మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పోటీలో ఉండగా, జై భారత్ నేషనల్ పార్టీ తరపున సీబిఐ పూర్వపు జాయింట్ డైరెక్టర్, 2019 ఎన్నికల్లో జనసేన తరపున విశాఖ లోక్‌సభ స్థానానికి పోటీచేసి దాదాపు 3 లక్షల ఓట్లు పొందిన వి.వి.లక్ష్మీనారాయణ గట్టి పోటీ ఇస్తున్నారు. వివిధ వర్గాల నుండి ఆయనకు లభిస్తున్న మద్దతు అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. లక్ష్మీనారాయణ ప్రచారం కూడా ప్రజలను ఆకట్టుకుంటోంది.

గాజువాక నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే గుడివాడ గురునాథరావు కుమారుడు, ప్రస్తుత మంత్రి గుడివాడ అమర్నాథ్ వైసీపీ తరపున పోటీ చేస్తుండగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ టీడీపీ తరపున గట్టిపోటీ ఇస్తున్నారు. ఇద్దరూ స్థానికులే కావడం, రెండు కుటుంబాలు రాజకీయపరంగా ప్రజలకు సుపరిచితులు కావడం ఇక్కడ పోటీని ఆసక్తికరంగా మార్చింది.



ఎంవీవీ సత్యనారాయణ



వెలగపూడి రామకృష్ణబాబు



వాసుపల్లి గణేష్‌కుమార్

భీమిలి నియోజకవర్గానికి ఇద్దరు యోధానుయోధులు కుస్తీపడుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మరో సిట్టింగ్ ఎమ్మెల్యే (విశాఖ ఉత్తరం), భీమిలి మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు టీడీపీ తరపున రంగంలో దిగారు. ఇరువురికి స్థానిక నాయకులు, కార్యకర్తలతో మంచి పరిచయాలు ఉన్నాయి. ఇటీవల కాలంలో తెలుగుదేశం నుండి చాలామంది వైసీపీలోకి మారిపోగా వారిలో కొందరు మాత్రమే వెనక్కి వస్తున్నారు. నువ్వా-నేనా అనేటట్లుగా వీరి మధ్య పోటీ నడుస్తోంది. ఎస్.కోట నియోజకవర్గంలో కోళ్ల లలితకుమారి టీడీపీ తరపున మళ్లీ పూర్వపు ప్రజాభిమానాన్ని కూడగట్టుకొని గెలిచేందుకు సమాయత్తమయ్యారు.



జేడీ లక్ష్మీనారాయణ

## (మొదటి పేజీ తరువాయిలు)

### వైసీపీ ప్రభుత్వ అవినీతిపై రాజ్ నాథ్ సింగ్ తీవ్ర విమర్శలు

ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తి కావాల్సి ఉంది. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.

ఏపీలో రూపుదిద్దుకునే విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ) రాష్ట్రానికి ఆర్థిక వెన్నుదన్నుగా నిలుస్తుంది. 465 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుపుకునే ఈ వీసీఐసీ తూర్పు పశ్చిమ ఆర్థిక కారిడార్ లో ఓ ముఖ్య భాగంగా విలసిల్లుతుంది" అని రాజ్ నాథ్ పేర్కొన్నారు.

### అప్పులు తెచ్చి బటన్ నొక్కడం గొప్ప కాదు: చంద్రబాబు

ఇంటికి కుళాయి ద్వారా మంచి నీరు సరఫరా చేస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం చేస్తాం.. వడ్డీ లేని రుణాలు అందిస్తాం. స్థలాలు లేని వారికి 2, 3 సెంట్లు భూమి ఇప్పించి గృహాలు నిర్మిస్తాం.

పెంచిన రూ.4 వేల పింఛన్లను ఏప్రిల్ నుంచే ఇస్తాం. దివ్యాంగులకు రూ.6 వేలు అందిస్తాం. పింఛన్ల పేరుతో ఈ ప్రభుత్వం శవ రాజకీయాలు చేస్తోంది. జగన్ సృష్టించిన సంక్షోభాన్ని సంపద సృష్టితో అధిగమిస్తాం. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబ భవిష్యత్తుకు గ్యారంటీ లభిస్తుంది. అప్పులు తెచ్చి బటన్ నొక్కడం గొప్ప కాదు. సంపద సృష్టించే, ఉద్యోగాలు కల్పించే వాళ్లు నాయకులు. ఉత్తరాంధ్ర ద్రోహి జగన్.. ఏం చేశారని ఇక్కడికి వస్తున్నారు? ఒక్క ప్రాజెక్టయినా కట్టారా? ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇచ్చారా? ఏమీ చేయకుండా ప్రజలకు కథలు చెప్పడానికి వస్తున్నారు" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### అట్టహాసంగా వేలాది మంది వైసీపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్ళి నామినేషన్





**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమానికి వెలాధిగా స్వచ్ఛందంగా తరలి వచ్చి సంఘీభావం ప్రకటించిన వైసీపీ శ్రేణులు, అభిమానులు నామినేషన్ కార్యక్రమంలో జన సునామీని చూసిన మేధావులు, రాజకీయ విశ్లేషకులు అంతా పార్వతీపురం నియోజకవర్గం లో వైసీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది

## రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** లోక్ సభ, శాసనసభ ఎన్నికలు -2024 సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీఎంసీ) అనుసరించి ప్రసార మాధ్యమాల్లో ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలకు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె. నివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు అనుసరించి జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, సామాజిక మాధ్యమాలైన సోషల్ మీడియా, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయని, వీటిలో ప్రసారాలకు కూడా ఎంసీఎంసీ అనుమతి ఇస్తుందని ఆయన తెలిపారు.

రిజిస్టర్ కాబడిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలుగానీ వారి తరపున ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు అనుమతి పొందుట కోసం నిర్ణీత నమూనాలో ప్రకటన ప్రసారం చేయుటకు 3 రోజులు ముందుగా జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రిజిస్టర్ కానీ రాజకీయ పార్టీలు, ఇతర వ్యక్తులు వారి ప్రకటన ప్రసారం చేయుటకు 7 రోజులు ముందుగా జిల్లాస్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు అందిన రెండు రోజుల్లోగా జిల్లాస్థాయి ఎంసీఎంసీ కమిటీ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి అన్ని రకాల టెలివిజన్ ఛానళ్లు, కేబుల్ నెట్వర్క్ లు, డిజిటల్ డిస్ ప్లే, మొబైల్ నెట్వర్క్ ల ద్వారా ఎస్ఎంఎస్, వాయిస్ మెసేజ్ లు వస్తాయని, అలాగే సామాజిక మాధ్యమాలైన (సోషల్ మీడియా) ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్ , ఇన్ స్టాగ్రామ్, వాట్సాప్, గూగుల్ వెబ్సైట్లు, వికీపీడియా కూడా ఎలక్ట్రానిక్ మీడియా పరిధిలోకి వస్తాయన్నారు. అలాగే సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలోను, ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే రాజకీయ ప్రచార ప్రకటనలు కూడా తప్పనిసరిగా ముందస్తు ధ్రువీకరణ పొందాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వార్తాపత్రికల్లో పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ప్రచురించాల్సి ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసీఎంసీ నుంచి అనుమతి పొందిన ప్రకటనలను మాత్రమే ప్రచురించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఎంసీఎంసీ అనుమతి పొందిన ఆర్డర్ నంబర్ ను సంబంధిత ప్రకటనపై సూచించించడం జరుగుతుందని, ఈ విషయాన్ని అన్ని ప్రసారమాధ్యమాలు గమనించాలని ఆయన సూచించారు. ఎంసీఎంసీ అనుమతి లేకుండా చేసే ప్రసారాలు, ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించి, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ జె .నివాస్ హెచ్చరించారు.

వీటితోపాటు చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఎంసీఎంసీ పర్యవేక్షిస్తుందని, మీడియా ఉల్లంఘనలు కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు.

## ఎంపికి 5, అసెంబ్లీకి 45 నామినేషన్లు దాఖలు



**విజయనగరం:** విజయనగరం పార్లమెంటు స్థానానికి బుధవారం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. వీరిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కలిశెట్టి రామలక్ష్మి రెండు సెట్లను దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ తరపున బొబ్బిలి శ్రీను, నవ భారత నిర్మాణ సేవా పార్టీ అభ్యర్థిగా వంగపండు మహేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బెల్లాన చంద్రశేఖర్ ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు బుధవారం ఒక్కరోజే 45 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. మొత్తం 31 మంది అభ్యర్థులు వివిధ పార్టీల తరపున, స్వతంత్రులుగా కూడా తమ నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.



గురువారం 25-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

| | |
|---|---|
| తిథి | : బ. విదియ పూర్తి |
| నక్షత్రం | : విశాఖ రా. 01.19 |
| వర్జ్యం | : తె. 05.29 ల 06.16 |

## తూర్పు నుంచి 8 నామినేషన్లు దాఖలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏడో రోజు బుధవారం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. తూర్పు నియోజకవర్గ ఆర్.వో., జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అభ్యర్థుల నుంచి సంబంధిత పత్రాలను స్వీకరించారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఇ. హైమావతి ఒక సెట్, వైకాపా నుంచి ముల్లపూడి వీర వెంకట సత్యనారాయణ (ఎంవీపీ సత్యనారాయణ) రెండు సెట్లు, వైకాపా నుంచి ముల్లపూడి నాగజ్యోతి రెండు సెట్లు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి డా. గణపతి కొంగరపు ఒక సెట్, స్వతంత్ర అభ్యర్థిగా బర్ల అప్పల పద్మాకర్ ఒక సెట్, బహుజన సమాజ్ పార్టీ నుంచి ఇ. పీటర్ జోసెఫ్ ఒక సెట్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి గుత్తుల శ్రీనివాసరావు ఒక సెట్, గుత్తుల మోనిక ఒక సెట్ సమర్పించారు.

## జూన్ 4 తర్వాత చంద్రబాబు పార్టీ ఉండదు

ఈ ఎన్నికల తర్వాత టీడీపీ ఉండదు, చంద్రబాబు ఉండడని వైసీపీ ఎంపీ విజయసాయి ట్వీట్ చేశారు. హైదరాబాదులో 42 ఏళ్ల కిందట ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అక్కడ జెండా పీకేసిందని, చంద్రబాబు తెలంగాణలో పూర్తిగా చాపచుట్టేశాడని పేర్కొన్నారు.

16 ఏళ్లు ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించిన రాజకీయ పార్టీ ఇలా అదృశ్యమైపోవడం ఎవరి స్వార్థ ఫలితం? ఇప్పుడు ఏపీలో కూడా అదే పునరావృతం అవుతుందని వివరించారు. ప్రజలే తుది తీర్పును వెలువరిస్తారని, జూన్ 4న ఓట్ల లెక్కింపు తర్వాత చంద్రబాబు పార్టీ ఉండదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. విజనరీ, అపర చాణక్యుడు అని ఎల్లో మీడియా జాకీలు, క్రేన్లు పెట్టి లేపిన బాబు చరిత్రహీనుడిగా రాజకీయ యవనిక నుంచి నిష్క్రమిస్తాడు... ఇది యథార్థం అని పేర్కొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

# కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

గురువారం 25-04-2024


## ఎంత కాలం ఈ కిరాయి జీవితాలు

మనుష్యుల్ని కిరాయికి తీసుకోవడం, మానవ జాతిని అవమానించడం మాత్రమే అవుతుంది. కానీ ఎంత విద్యావంతులైనా, ఎన్ని పథకాల ద్వారా ప్రయోజనాలు పొందుతున్నా, ప్రజలు కిరాయికి తమ సమయాన్ని కేటాయించడం ఇంకా బాధాకరంగానే ఉంది. ఎన్నికలలో ప్రచారం చేసే వ్యక్తులకు కూడా తిరిగేందుకు కిరాయికి మనుష్యులు కావాలి. విదేశాల నుండి డబ్బు తీసుకొని ఇక్కడ జరిపే మత ప్రచార సభలకు కిరాయి మనుష్యులు కావాలి. ఊరేగింపులకు కిరాయి మనుష్యులు కావాలి.

మానవుడి సంపాదన శరీరం కష్టంతోనో లేదా నైపుణ్యంతోనో, తెలివితేటలతోనో ముడిపడి ఉంటుంది. అంతేగాని ప్రదర్శనలకు కిరాయి తీసుకొని ఎండల్లో, వానల్లో, వాహనాల్లో తరలించబడడం, మూగజీవుల మాదిరిగా ఎండకు ఎండుతూ, కిరాయి సొమ్ము కోసం, నాణ్యతలేని ఆహారం కోసం ప్రజలు ఎగబడడం, సమాజంలో దైన్య స్థితిని ప్రతిబింబిస్తుంది.

77 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో సామాన్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక పథకాలు ప్రవేశ పెట్టారు. ఉచితంగా ఆహారం, ఇల్లు, నీరు, ఆఖరికి రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత ఉన్నత విద్య అభ్యసించమని చెబుతున్నారు. చదువుకునే విద్యార్థులకు పలురకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఆఖరికి వారి తల్లిదండ్రులకు కూడా ఆర్థిక సహాయం అందించి పిల్లల చదువు మధ్యలో నిలిచిపోకుండా ప్రయత్నిస్తున్నారు. క్రమేణా సామాన్యుల జీవితాలలో సుస్థిరమైన ఆర్థిక స్వావలంబన పెంపొందించడానికి ప్రభుత్వాలు ఇంకా కృషి చేస్తూనే ఉంటాయి. కానీ మానవులు సభలకు కిరాయి తీసుకొని హాజరుకావడం, శరీర శ్రమకు ఓర్చి దూరప్రాంతాలకు ప్రయాణించడం, ఎండలను తట్టుకొని ఆరోగ్యం పాడుచేసుకోవడం, నాణ్యతలేని ఆహారం తిని సొమ్మసిల్లిపోవడం, ఉచితంగా పంచబడిన చౌకబారు మద్యం తాగి అస్వస్థులవడం చాలాబాధాకరమైన విషయం.

మానవ రక్షణకు అనేక రకాల చట్టాలు ఉన్నాయి గాని ఇలా తమ ఫలాన్ని చూపించుకునేందుకు మనుష్యుల్ని అద్దెకు తెచ్చుకోవడం చట్టరీత్యా నేరమో కాదో తెలియరావడం లేదు. ఎవరిని మెప్పించడానికి ఇంకా ఈ రాజకీయ బలప్రదర్శనలు జరుగుతున్నాయో అదికూడా అర్థం కావడం లేదు. మార్ఫిడి చేసిన ఫొటోలతో పత్రికలలోను, టీవీలలోను, డిజిటల్ మీడియా ద్వారాను తమ బలాన్ని ప్రదర్శించుకోవడానికి రాజకీయ నాయకులు జనాలను అద్దెకు తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా తమ ప్రాపకం కింద జీవిస్తున్నట్లుగా భావించబడుతున్న వారిని బెదిరించి, భయపెట్టి సభలకు లాక్కెళ్లడం కూడా అమానవీయంగానే ఉంది. సభలకు చుట్టూ కంచెలు వేయడం, ద్వారాలు బంధించి ప్రజలు కనీస అవసరాలకు కూడా బయటకు వెళ్లకుండా నిర్బంధించడం, ఇష్టంలేక వెనక్కి వెళ్లిపోదామనుకునేవారిని బెదిరించి లోపలే ఉంచడం ఎంత దౌర్జన్యకరమో మానవతావాదులు గమనించడం లేదు.

కుక్కలు, నక్కలు, పాములు, కప్పలు పట్టి ఆడించే వాళ్లను కోర్టులకు లాగుతున్న ప్రకృతి ప్రేమికులు మానవులపై జరుగుతున్న ఈ దమనకాండను పట్టించుకోలేకపోవడం విచారకరంగా ఉంది. భారతదేశంలో ముష్టితో జీవించడాన్ని నిషేధించారు. అంటే అడుక్కొని జీవించడం చట్టరీత్యా నేరం. కానీ మండుటెండల్లో కొందరు తల్లులు కాని తల్లులు తమ బిడ్డలు కాని బిడ్డలను ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రదర్శిస్తూ డబ్బులు యాచిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల నుండి ఉన్నతాధికారుల వరకు అందరూ గమనిస్తున్నారు. బహుశా పేరు కోసం పాటుపడే ప్రచార పిచ్చిగల కొందరు ఉద్యమకారులు కూడా గమనిస్తూ ఉండే ఉంటారు. గ్లాసు మంచినీళ్లు ఊరికే ఇచ్చి 100 ఫొటోలు తీసుకునే పిచ్చి జనం ఇలాంటి అభాగ్య బాలల రక్షణకు నడుం కట్టలేకపోతున్నారు. తన డ్యూటీ కాదని ట్రాఫిక్ పోలీసులు, చెప్పినా పట్టించుకోని శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఏ ప్రాంతాల నుండి భాష తెలియని విశాఖ నగరానికి వచ్చి ఇలాంటి యాచక వృత్తి చేస్తున్నారో ఆలోచించలేని పోలీస్ అధికారులు ఈ వ్యవస్థను అలాగే కొనసాగనిస్తున్నారు.

మానవులను కిరాయికి తీసుకునే వ్యవస్థను నిర్మూలించాలి. ప్రజలు కూడా తమ అస్థిత్వాన్ని వదులుకొని కేవలం 500 రూపాయల కోసం (కొన్నిచోట్ల 200 లేదా 300 మాత్రమే ఇస్తున్నట్లు వినికిడి) తమ అస్థిత్వాన్ని చంపుకొని కిరాయి ప్రదర్శనలకు హాజరు కావడం తప్పు అని అర్థం చేసుకోవాలి. తెలివైన వారు, మోసగాళ్ల చేతిలో బలిపశువులుగా మారకూడదని వారంతటవారు గ్రహించాలి. జవసత్వాలు కోల్పోయిన మీడియా దాదాపు కాలిచెప్పుల మాదిరిగా ఇతరుల పంచన బతుకుతూ ఇలాంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వగలిగే స్థాయిని కోల్పోయింది. పెంపుడు జంతువుల వంటి పాత్రికేయులు ఉసిగొల్పబడిన లక్ష్యాలపై బట్టలు చించుకొని మొరుగుతున్న ఈ రోజులలో సమాజానికి మీడియా నుండి ఎటువంటి ప్రయోజనం ఉండదనేది సుస్పష్టం. సామాజిక వేత్తలు, ఉద్యమకారులు, మానవుల అక్రమ కిరాయి వ్యవహారాలపై దృష్టిపెట్టి చట్టపరమైన పరిరక్షణకు కృషిచేయాలి.

-సూరంపూడి వీరభద్రరావు


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-06-2024, తేదీ: 16.04.2024

పని పేరు: సీనియర్ డివిజనల్ ఇంజనీరు/హెడ్ క్వార్టర్/వాల్తేరు పరిధిలోని రెస్ట్ హౌస్‌లు క్లాసిక్, నోవా ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు అప్ కీపింగ్ మరియు మెయింటెనెన్స్ కొరకు 24 నెలలు కాలానికు అవుట్ సోర్సింగ్.

సుమారు పని విలువ: ₹ 72,56,021.41, బయానా: ₹ 1,45,100/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 09.05.2024న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైనా మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాయీయబడినది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-48/P/24-25


## నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు తలాత్ పర్యటన

విజయనగరం: అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈనెల 26 నుంచి ఎన్నికల సాధారణ పరిశీలకులు తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పర్యటించనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన ఇకనుంచీ వారంలో ఒకటి రెండు రోజులు అందుబాటులో ఉంటారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థుల అక్రమాలపై పరిశీలకున్ని సాధారణ ప్రజలు సైతం నేరుగా కలిసి ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు. అంతేకాకుండా పరిశీలకుని సెల్ నంబరు 9032338136 కి ఫోన్ చేసి గానీ, electionobservervzm@gmail.com మెయిల్ ద్వారా గానీ అక్రమాలపై ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, నగదు, మద్యం, ఇతర విలువైన ఆభరణాలు, వస్తువుల పంపిణీ తదితర ప్రలోభాలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుతో పాటు ఆ అంశానికి సంబంధించిన ఫొటో, వీడియో, వాయిస్ మెసేజ్ లేదా టెక్స్ట్ మెసేజ్‌ను జత చేయాల్సిఉంటుంది. ఫిర్యాదు దారుని పేరు, అడ్రస్, సెల్ నెంబరును తెలియజేయాలి. వారిచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలను తెలియజేయడం జరుగుతుంది.




బుధవారం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి విచ్చేసిన బిజెపి మాజీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌ని కలిసి ఘన-స్వాగతం పలికిన జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

## వైభవంగా నూతన రామాలయ నిర్మాణానికి శంఖుస్థాపన



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం నూతన రామాలయం ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపెద్దలు సర్పంచ్ వానపల్లి అరుణత, వానపల్లి జగన్నాథరావు, మాజీ సర్పంచ్ మాడెం రాజుబాబు, పుత్సా బాబూరావు నాయుడు, ఎం. వెంకటరావు, తేలు వెంకటేశ్వరరావు, తేలు నరసింహరావు, గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామ దాతలైన తెడ్లపు కుటుంబీకులు ఇచ్చిన స్థలంలో సబ్బవరంకు చెందిన శ్రీ వాసుదేవానంద సరస్వతి వారు సమక్షంలో పురోహితుల వేదమంత్రోచ్చరణల నడుమ రామాలయం ఏర్పాటుకు శంఖుస్థాపన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామస్తులు, దాతలు విరాళాలుతో ఆధ్యాత్మికంగా రామాలయాన్ని నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా రామభక్తులు ప్రత్యేక భజనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులే కాకుండా సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 7 వ రోజు 7 నామినేషన్లు దాఖలు

## నేడు నామినేషన్ దాఖలు కు తుది గడువు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): నామినేషన్ ఘట్టం లో భాగం గా 7 వ రోజు బుధవారం 7 నామినేషన్లు దాఖలు అయ్యాయి. భీమిలి నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకుఅధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి అవంతి శ్రీనివాసరావు, అలాగే అదే పార్టీ నుండి రెండవ నామినేషన్ అవంతి శ్రీనివాసరావు సతీమణి ముత్తంశెట్టి జ్ఞానేశ్వరి, స్వంతంత్ర అభ్యర్థిగా నూకల సూర్యప్రకాష్ (ఫోరమ్ ఫర్ బెటర్ డెమోక్రసీ), జై భరత్ జాతీయ పార్టీ నుండి ఇల్లిపిల్లి అనిల్ కుమార్, ప్రజా ప్రస్థానం నుండి దాసరి లక్ష్మీ సంధ్య,స్వంతంత్ర అభ్యర్థిని ఏలూరి ధర్మావతి, సమాజ్ వాది పార్టీ నుండి చోడిపల్లి రాజు తమ నామినేషన్ లను భీమిలి నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక ఆర్ డి ఓ భాస్కర రెడ్డి కు అందజేశారు. కాగా ఈ నెల 18 న ప్రారంభమైన నామినేషన్ దాఖలు కార్యక్రమంఈ నెల 25 వ తేదీ(గురువారం) తో ముగుస్తుందని, 26 వ తేదీన నామినేషన్ ల పరిశీలన,29 వ తేదీన నామినేషన్ ల ఉపసంహరణకు అవకాశం ఉందని నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక ఆర్ డి ఓ భాస్కర రెడ్డి తెలిపారు.

## తెలుగుదేశం లోకి వైసీపీ నాయకుల వలసలు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షం లో తెలుగుదేశం పార్టీ లోకి వైసీపీ నాయకుల చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి.ఈ మేరకు స్థానికం గా గల గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ బుధవారం గంటా శ్రీనివాసరావు నివాసం లో జరిగిన కార్యక్రమం లో వైసీపీ కి చెందిన పద్మనాభం మండలం కృష్ణాపురం మొకరభవానీ రైతు సంఘము జిల్లా అధ్యక్షులు మొకర అప్పలనాయుడు(అన్నమయ్య ), సీనియర్ నాయకులు మొకర శ్రీను తదితరులు తెలుగుదేశం పార్టీ తీర్థం బుచ్చుకొన్నారు. వారికి గంటా శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి సాదరం గా ఆహ్వానించారు.ఈ సందర్భం గా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం వైపు చేస్తున్నారని అన్నారు. భీమిలి లో కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేలా అందరూ కృషి చేయాలని అన్నారు. కృష్ణాపురం లో చేరికలతో దాదాపు గ్రామం లో వైసీపీ తుడుచుపెట్టుకుపోయిందని ఆయన అన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ కి చెందిన మాజీ ఎంపీపీ లు కాళ్ళ నగేష్ కుమార్, డి గోపీబాబు, మాజీ సర్పంచ్ ఎస్ అచ్చినాయుడు, మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రీను, కొవ్వాడ సర్పంచ్ కోన శ్రీనివాస్, తెలుగు యువత మండల శాఖ అధ్యక్షులు కాళ్ల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎస్ పైడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కొనసాగింపు కై వైసీపీకి ఓటు వేయండి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీలో 12వ వార్డులో నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి యు.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు)ను గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా,వైసిపి సీనియర్ నాయకులు పిల్లా త్రినాథ్ లు(డాక్టర్) ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలతో మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా పేదింటి ప్రజలకు నవ రత్నాలతో పాటుగా అనేక సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసానిచ్చిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరిగి మరలా సీఎం గా చేసుకోవాలన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా వృద్ధులకు పెన్షన్లు ప్రతి నెలా ఒకటో తారీఖునే ఇంటి వద్దనే అందించారని కుటిల రాజకీయాలతో ఎన్నికల కోడ్ నెపంతో వృద్ధులకు పెన్షన్ ఇవ్వనికుండా చేసినప్పుడు వృద్ధులు తమ పెన్షన్లను తీసుకోడానికి ఎంత ఇబ్బంది పడ్డారో ప్రతీ ఒక్కరూ చూసారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు దొడ్డి వెంకటేష్, డబ్బీరు రవి,లోట్ల శంకర్ రావు,డి ఎస్ ఎన్ రాజు,పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కోలాహలంగా వైసీపీ అభ్యర్థి అవంతి నామినేషన్



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అత్యంత కోలాహలం నడుమ భీమిలి నియోజక వర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు సోమవారం తన నామినేషన్ ను ఆర్ డి ఓ కార్యాలయం లో దాఖలు చేసారు. ముందుగా బైక్ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తల భారీ ర్యాలీ తో కార్లు సింహాచలం, మధురవాడ, తగరపువలస మీదగా భీమిలి చేరుకొన్న అవంతి శ్రీనివాసరావు బీచ్ రోడ్ లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ని ఎదుర్కోలేక వివిధ పార్టీ ల కలయిక తో కూటమి ఏర్పడిందని ఏద్దేవా చేసారు. తెలుగుదేశం పార్టీకి ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని ఆయన అన్నారు. జగన్ మరలా ముఖ్య మంత్రి అయితే వైజాగ్ రాజధాని గా అవతరించి పరిశ్రమలు, యువత కు ఉపాధి తో పాటు పేద ప్రజలు బాగుపడతారన్నారు.పార్టీ కి చెందిన విశాఖ ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్రం లో తిరిగి వైసీపీ ప్రభుత్వం వస్తుందని కావున ప్రజలు భీమిలి, విశాఖలో ఫాన్ గుర్తు కు ఓటు వేసి అవంతి శ్రీనివాసరావు ను తనను గెలిపించాలని కోరారు. అనంతరం సభ ప్రాంగణం నుండి అవంతి శ్రీనివాసరావు ఆర్ డి ఓ కార్యాలయం కు చేరుకొని అక్కడ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్ డి ఓ భాస్కర రెడ్డి కి తన నామినేషన్ ను అందజేశారు.ఆయన వెంట ఉన్న వారిలో వైసీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త వై వి సుబ్బారెడ్డి, విశాఖ ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ తదితరులు ఉన్నారు. పై కార్యక్రమాలలో వైసీపీ నగర అధ్యక్షులు కోలా గురువులు జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.నామినేషన్ కార్యక్రమం లో భాగం గా వేలాది కార్యకర్తల నడుమ మహిళ ల కోలాటలు, కేరళ డప్పు వాయిద్యాలు, పులివేషాలు,తీన్ మార్ లతో భీమిలి లో పండుగ వాతావరణం నెలకొన్నది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): 33/11 కె.వి పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పురుషోత్తపురం పి ఎమ్ ఐ పనుల వలన గురువారం నాడు యలమంచిలి మండలంలో పురుషోత్తపురం, పోతిరెడ్డిపాలెం, రుక్మిణీపురం, రేగుపాలెం, వెంకునాయుడుపాలెం, రామభద్రాపురం, లైన్ కొత్తూరు గ్రామాలలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## విజయీభవ ర్యాలీకు తరలిన నాయకులు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఎన్డీయే కూటమి అనకాపల్లి ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ బుధవారం ఉదయం నామినేషన్ వేసిన తరుణంలో అనకాపల్లిలో సాయంత్రం విజయీభవ ర్యాలీని తలపెట్టారు. ఈ ర్యాలీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న నేపథ్యంలో యలమంచిలి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీను, నాయకులు పల్లా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజులతో పాటుగా కూటమి పార్టీ నేతలు వేల సంఖ్యలో తరలి వెళ్లారు.

## బ్రేక్‌ఫాస్ట్‌లో పొరపాటున కూడా ఈ ఆహారాలు తినకండి



ప్రస్తుత కాలంలో పని బిజీలో పడి.. ఎవరూ ఆరోగ్యంపై అంతగా శ్రద్ధ చూపడం లేదు.. జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం.. పలు అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయి. అయితే, ఉదయం ఎంత బాగా ప్రారంభమైతే మీ రోజు అంత మెరుగ్గా ఉంటుంది. అంటే.. అల్పాహారం విషయంలో మాత్రం అస్సలు లైట్ తీసుకోవద్దంటున్నారు.

అల్పాహారంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వును మాత్రమే తీసుకోవాలి. అయితే కొంత జాగ్రత్త కూడా అవసరం. అల్పాహారంలో ఏవి పడితే అవి తింటే.. ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్‌లో కొన్ని పదార్థాలు తీసుకోకూడదు.

గత కొన్ని సంవత్సరాలుగా అల్పాహారం సమయంలో తృణధాన్యాలకు సంబంధించిన బ్రెడ్ లు తినే ధోరణి చాలా పెరిగింది. అయితే ఇవి ప్రాసెస్ చేసి తయారు చేయబడినందున ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. అందులో తృణ ధాన్యాల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.. చక్కెర పరిమాణం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, ఇది మధుమేహం, ఊబకాయం, గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది.

ఉదయం పూట పండ్లు, వాటి రసాలను తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు. అయితే కొందరు మార్కెట్‌లో లభించే ప్యాక్ చేసిన పండ్ల రసాలను తీసుకుంటారు. ప్యాక్ చేసిన జ్యూస్‌లలో అధిక మొత్తంలో ప్రిజర్వేటివ్‌లు, షుగర్ ఉంటాయి. ఇవి మన ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి కావున ఈ అలవాటును మార్చుకోండి..

ఈ రోజుల్లో బ్రేక్‌ఫాస్ట్‌లో పెరుగుకు బదులుగా రుచిగల పెరుగులను తినే ట్రెండ్ చాలా పెరిగింది. అయితే ఈ ఫుడ్ ఐటమ్‌లో షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మన రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. అందుకే ఉదయం పూట దీనిని తినకూడదు.

# చర్మం చాలా జిడ్డుగా ఉందా?



ఒక్కొక్కరికి ఒక్కో రకమైన చర్మం ఉంటుంది. కొందరికి డ్రై స్కిన్, కొందరికి ఆయిల్ స్కిన్ మరియు చాలా మంది చాలా సెన్సిటివ్ స్కిన్ కలిగి ఉంటారు. ముఖ్యంగా అన్ని కాలాల్లో కొంతమందికి జిడ్డు చర్మం సమస్యగా ఉంటుంది.

ముఖ్యంగా వేసవిలో మీ చర్మం లేదా చర్మం జిడ్డుగా ఉండటమే కాకుండా వేసవిలో ఎక్కువగా చెమట పట్టడం వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. కానీ చింతించకండి. ఎలాంటి రసాయనాలు వాడకుండా ఇంట్లోనే ఆయుర్వేద ఉత్పత్తులను ఉపయోగించి మీ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు.

**చందనం/గంధం పొడి:**

అర చెంచా గంధపు పొడిని నీళ్లలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు చర్మానికి ఇది చక్కటి పరిష్కారం. అంతేకాకుండా, మొటిమలు, డార్క్ సర్కిల్ అన్ని సమస్యలు కూడా తొలగిపోతాయి.

**గోధుమ పిండి, నిమ్మరసం:**

గోధుమ పిండి, పసుపు మరియు నిమ్మరసం కలపండి. నిమ్మరసానికి బదులుగా పెరుగు కలుపుకోవచ్చు. దీన్ని ఫేస్ ప్యాక్ లాగా మిక్స్ చేసి ముఖానికి అప్లై చేయాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి పదినిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తే ముఖం కాంతివంతంగా మారి జిడ్డు చర్మం తొలగిపోతుంది. గోధుమ పిండికి బదులుగా కడ్లీ పిండిని కూడా ఉపయోగించవచ్చు. చిక్‌పా పిండి కూడా జిడ్డుగల చర్మానికి అద్భుతమైన చికిత్స, కానీ కొంతమందికి, చిక్‌పా పిండిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. కాబట్టి ముందుగా వేరుశెనగ పిండి మీ చర్మానికి సరిపోతుందో లేదో చెక్ చేసుకోండి.

**పాలు:** జిడ్డు చర్మానికి పాలను అప్లై చేయడం వల్ల మరిన్ని సమస్యలు వస్తాయని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది తప్పు, పాలు యొక్క క్లెన్సర్ లక్షణం ముఖం యొక్క చర్మాన్ని లోతుగా రక్షిస్తుంది మరియు చర్మంలోని ఆయిల్ కంటెంట్‌ను కూడా తొలగిస్తుంది. ఇది చర్మం పొడిబారకుండా కూడా చేస్తుంది. పాలతో ముఖాన్ని కడుక్కోవడం వల్ల చర్మంలోని రంధ్రాలు సెబమ్ లేదా ఆయిల్‌తో మూసుకుపోకుండా నిరోధించవచ్చు.

తేనె దాదాపు ప్రతి ఒక్కరి ఇంట్లో నెయ్యి ఉంటుంది. ఇది జిడ్డు మరియు పొడి చర్మానికి రక్షణను అందిస్తుంది. చర్మం యొక్క ఉత్తమ సహజ మాయిశ్చరైజర్ లాగా పనిచేస్తుంది. తేనెను సన్నగా ముఖానికి రాసుకుని 15 నిమిషాల తర్వాత కడిగేస్తే ముఖంలో మెరుపు పెరగడమే కాకుండా వయసు పైబడిన మచ్చలు కూడా తొలగిపోతాయి.

ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి జిడ్డు చర్మానికి ఉత్తమమైన ఔషధం. ముల్తానీ మిట్టి అన్ని రకాల చర్మాలకు చికిత్స చేయగలదు, జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ముల్తానీ మిట్టిని ఒక గిన్నెలో వేసి అవసరమైనంత రోజ్ వాటర్ వేసి పేస్ట్ లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ముఖం, మెడపై రాసి ఆరిపోయే వరకు అలాగే ఉంచాలి. తర్వాత కడగాలి. ఇలా రెగ్యులర్ గా చేస్తే జిడ్డు చర్మం పోయి హెల్తీ గ్లోయింగ్ స్కిన్ మీ సొంతం అవుతుంది.

కలబంద సహజసిద్ధమైన అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల జిడ్డు చర్మం తొలగిపోవడమే కాకుండా ముఖంలో మెరుపు పెరుగుతుంది. ముఖంపై వృద్ధాప్య గుర్తులను నివారిస్తుంది. రాత్రి పడుకునే ముందు అలోవెరా జెల్ ను ముఖానికి రాసుకుంటే చాలా మంచిది.

## డయాబెటిక్ వ్యాధిగ్రస్థులు చెరుకు రసం తాగకూడదు



అయితే చెరుకు రసం ఆరోగ్యపరంగా ఎంత మంచిదైనా కొందరు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగకూడదు. పొరపాటున కూడా తాగకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెరుకు రసం ఎవరెవరు, ఎలాంటి వాళ్లు తాగకూడదో పరిశీలిద్దాం.

వేసవి వచ్చిందంటే చాలు చెరుకు రసం బండ్లకు డిమాండ్ పెరుగుతుంటుంది. చెరుకు రసంతో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. చెరుకురసంలో కాల్షియం, ఇత్తడి, ఐరన్ పుష్కలంగా లభిస్తాయి. ఈ పోషకాలు శరీరానికి చాలా అవసరం. చెరుకు రసం క్రమం తప్పకుండా తాగుతుంటే ఐరన్ లోపం ఉండదు. అయితే కొందరు చెరుకు రసం అతిగా సేవించకూడదు. కొందరు అస్సలు తాగకూడదు.

డయాబెటిస్ వ్యాధిగ్రస్థులు చెరుకురసం తాగడం మంచిది కాదు. ఎందుకంటే చెరుకురసం గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. దాంతో మధుమేహం వ్యాధిగ్రస్థులకు హాని కల్గిస్తుంది. ఇక జలుబు, తుమ్ములు బాధిస్తుంటే చెరుకు రసానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఈ సమస్య మరింత పెరుగుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో చెరుకు రసం తాగితే అనర్థాలే ఎక్కువ.

కొంతమందికి వివిధ కారణాలతో కడుపు సంబంధిత సమస్యలుంటాయి. ఈ సమస్యలతో బాధపడేవాళ్లు చెరుకు రసం తాగకపోవడమే మంచిది. ఎందుకంటే కడుపులో సమస్య ఉన్నప్పుడు సహజంగానే జీర్ణక్రియ దెబ్బతింటుంది. ఈ పరిస్థితుల్లో చెరుకు రసం తాగడం అలవాటు చేసుకుంటే సమస్య మరింత పెరుగుతుంది. కొంతమందికి పళ్లలో కేవిటీస్ సమస్య ఉంటుంది. ఈ సమస్య ఉన్నవాళ్లు చెరుకురసం తాగకూడదు. ఎందుకంటే ఇందులో ప్రకృతి సహజ సిద్ధ పంచదార పెద్దమొత్తంలో ఉంటుంది. దాంతో పళ్లకు నష్టం కలుగుతుంది.

# ఈ లాభాల కోసమైనా కచ్చితంగా దోసకాయ తినాల్సిందే



రోజురోజుకి ఎండలు పెరుగుతున్నాయి. వేడి కారణంగా చాలా మంది హెల్త్ ప్రాబ్లమ్స్‌ని ఫేస్ చేస్తున్నారు. అదే విధంగా, తగినంత పోషకాలు అందించాలి. సమ్మర్‌లో రోజూ దోసకాయ తినడం మంచిది. ఇందులో పోషకాలు అనేక లాభాలను అందిస్తాయి. ఎండాకాలంలో దోసకాయ తింటే అనేక లాభాలు ఉంటాయి.

**చల్లదనానికి..** వేడి వాతావరణంలో శరీరాన్ని లోపల్నుంచి కూడా చల్లబరచడం చాలా ముఖ్యం. హాట్ సీజన్ స్నాక్‌గా దోసకాయని తీసుకోవాలి. దోసకాయని తీసుకుంటే వేడిని తగ్గించాలి. గుండె జబ్బులని దూరం చేసుకోవడానికి చాలా మంచిది.

**జీర్ణక్రియకి మంచిది..** దోసకాయ జీర్ణక్రియకి మంచిది. ఇందులో వాటర్ కంటెంట్, ఫైబర్ జీర్ణక్రియని ఈజీ చేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలకు కూడా దోసకాయ మంచిది. రోజూ సరైన మొత్తంలో దోసకాయ తినడానికి మంచిది.

**హైడ్రేషన్..** సమ్మర్‌లో డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నారు. దీన్ని దూరం చేసుకునేందుకు నీరు ఎక్కువగా తాగాలి. అదే విధంగా, దోసకాయని డైట్‌లో చేర్చుకుంటే శరీరానికి కావాల్సిన నీరు అందుతుంది. దోసకాయలో 95 శాతం నీరు ఉంటుంది. దోసకాయ తింటే శరీర వేడి తగ్గి, జీవక్రియ మెరుగవుతుంది.

**ఎలక్ట్రోలైట్స్..** దోసకాయ శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. పొటాషియం, మెగ్నీషియం, సోడియం లోపం ఉన్నవారు కచ్చితంగా వారి ఆహారంలో దోసకాయని యాడ్ చేసుకోవాలి. శరీరంలో సరైన హైడ్రేషన్‌ని నిర్వహించడానికి దోసకాయ చాలా మంచిది.

## వీటిని తినేముందు కచ్చితంగా నానబెట్టాల్సిందేనట..



ఒక్కో ఆహార పదార్థంలో ఒక్కో గుణాలు ఉంటాయి. వీటిలో చాలా వరకూ పోషకాలతో నిండి ఉంటాయి. వీటిని తినే ముందు నానబెట్టి తినడం వల్ల అవి ఆరోగ్యానికి చాలా మంచివి. ఏయే ఆహారపదార్థాలను నానబెట్టాలి.

**నానబెడితే..** కొన్ని ఫుడ్స్‌ని నానబెడితే అవి మన మన శరీరంలోకి పూర్తిగా గ్రహించబడతాయి. జీర్ణక్రియని ఈజీగా చేస్తాయి. కొన్ని ఫుడ్స్ గట్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే రసాయనాలు, ఎంజైమ్స్‌ని కలిగి ఉంటాయి. వాటిని పూర్తిగా తీసేశాకే తీసుకోవాలి. అలా మనం తినాల్సిన ఫుడ్స్ గురించి తెలుసుకోండి.

**ఓట్స్..** ఓట్స్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వీటిని ఉడికించే ముందు కాసేపు నానబెట్టాలి. ఓట్స్‌ని పాలు, నీరు, పెరుగులో రాత్రంతా నానబెట్టాలి. అప్పుడు అందులోని ఫైటిక్ యాసిడ్ విచ్ఛిన్నమై జీర్ణం సులభమవుతుంది.

**చియా సీడ్స్..** చియాసీడ్స్, అవిసెలు వంటి వాటిని కూడా నానబెట్టి తినడం అలవాటు చేసుకోండి. వీటిలో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని నానబెట్టి తింటే



అందులోని పోషకాలు పూర్తిగా అందుతాయి. ఇవి జీర్ణక్రియని మెరుగ్గా చేస్తాయి.

**డ్రైఫ్రూట్స్...** ఎండుద్రాక్ష, అత్తిపండ్లు, ఆప్రికాట్స్, ప్రూనే వంటి డ్రై ఫ్రూట్స్ ఏవైనా కూడా నానబెట్టి తింటే మంచిది. వీటిని ఇలా నానబెట్టి తింటే జ్యూసీగా ఫ్లేవర్ ఫుల్‌గా ఉంటాయి.

**చిరుధాన్యాలు..** నేటి కాలంలో చాలా మంది చిరు ధాన్యాలను ఇష్టంగా తీసుకుంటున్నారు. వీటిని కూడా వండే ముందు బాగా నానబెట్టి తీసుకోవాలి. వీటిని నానబెట్టి ఉడికిస్తే జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది.

**బీన్స్..** అన్నిరకాల బీన్స్, పప్పులు నానబెడితే చాలా మంచిది. అప్పుడే అవి చక్కగా ఉడుకుతాయి. అందులోని పోషకాలు మనకి అందుతాయి. దీని వల్ల కుకింగ్ టైమ్ కూడా తగ్గుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా జీర్ణక్రియ ఈజీ అవుతుంది.

**నట్స్..** జీడిపప్పు, బాదం, గుమ్మడి గింజలు, మిగతా నట్స్ అలానే తినడం, ఫ్రై చేసి తినడం కంటే నానబెట్టి తింటే మంచిది. నానబెట్టినప్పుడు దాని చర్మంలోని చెడు ఎంజైమ్స్ తొలగిపోతాయి. జీర్ణక్రియని ఈజీ చేస్తాయి. పోషకాలు కూడా పూర్తిగా అందుతాయి.

# పుట్టగొడుగులతో మధుమేహాన్ని నివారించవచ్చు!

మారుతున్న జీవనశైలి వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి సమస్యలు నేటి కాలంలో సర్వసాధారణమైపోయాయి. మధుమేహం అటువంటి వ్యాధి, దీనిలో అనేక ఆహార పదార్థాలను నివారించమని సలహా ఇస్తారు. డయాబెటిక్ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ఆహారాన్ని తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల మధుమేహం సమస్య పెరుగుతుంది. అందుకే చాలా మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహార పదార్థాల విషయంలో అయోమయంలో ఉంటారు. ఎలాంటి ఆహారం ఎంచుకోవాలో అర్థం కాదు.

డయాబెటిక్ రోగులు వారి ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని చేర్చుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగుల వినియోగం సరైనదా కాదా అనేది ఇప్పుడు ప్రశ్న.

డయాబెటిస్‌ను నివారించడానికి మరియు నియంత్రించడానికి పుట్టగొడుగులు ఉత్తమమైన ఆహారాలలో ఒకటి. అవును, పుట్టగొడుగులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నివారించవచ్చు మరియు బరువు నియంత్రణ, జీర్ణక్రియ, గుండె సమస్యలతో సహా అనేక ఆరోగ్య పరిస్థితులకు పుట్టగొడుగులు మాత్రమే పరిష్కారం.

పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యకరమైన శరీరానికి మేలు చేసే ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉందా లేదా? మా నిపుణుల అభిప్రాయం ప్రకారం, డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగులు ప్రయోజనకరంగా ఉంటాయి. పుట్టగొడుగులు స్టార్చ్ లేనివి, ఇది రక్తంలో చక్కెర రోగులకు మంచిది. ఇది కాకుండా, ఫైబర్ ఇందులో కరుగుతుంది, ఇది మధుమేహ రోగులకు చాలా మంచిది.

అధిక పోషక విలువ పుట్టగొడుగులు వాటి గొప్ప పోషకాహార ప్రొఫైల్ కారణంగా చాలా ఆరోగ్యకరమైనవి. పుట్టగొడుగులలో 90% నీరు ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి మరియు కేలరీల నియంత్రణకు గొప్పది. ఇంకా, పుట్టగొడుగులు తక్కువ కొవ్వు, అధిక ప్రోటీన్ మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారం.

తక్కువ గ్లైసెమిక్ సూచిక పుట్టగొడుగులు తక్కువ GIని కలిగి ఉంటాయి అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మధుమేహం కోసం ఆహారాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు, తక్కువ GI ఆహారాలు ఉంచబడతాయి ఎందుకంటే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెరకు చెడ్డవి. పుట్టగొడుగులను తింటే పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది.

గుండెకు మంచిది గుర్తుంచుకోండి, మీరు డయాబెటిక్ అయితే, మీకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పుట్టగొడుగులలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు మరియు కొవ్వు తక్కువగా ఉండటం వల్ల గుండెకు మేలు చేస్తుంది. ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని అనుమతించదు, ఇది చివరికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, పుట్టగొడుగులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయని చెబుతారు. పుట్టగొడుగులు రక్తంలో చక్కెరను బాగా గ్రహించేలా చేస్తాయి, ఇది ఇన్సులిన్ నిరోధకతను కలుపుతుంది. మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వల్ల మధుమేహం లేని వారిలో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని




కూడా తగ్గించవచ్చు.

బరువు నిర్వహణ స్థూలకాయం మరియు మధుమేహం పరస్పర సంబంధం కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువు పెరిగే అవకాశం ఉంది. మీకు ఒకటి ఉన్నప్పటికీ, మీకు మరొక సమస్య ఉండవచ్చు. అందువల్ల, మధుమేహం నివారణ మరియు నిర్వహణకు బరువు నిర్వహణ చాలా ముఖ్యం. పుట్టగొడుగులలో కేలరీలు మరియు కొవ్వు తక్కువగా ఉంటాయి కానీ ప్రోటీన్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. పుట్టగొడుగులను తినడం వల్ల రోజంతా మీ శక్తి స్థాయిలను పెంచుకోవచ్చు.

జీవక్రియ సమస్యలను తగ్గిస్తుంది పుట్టగొడుగులు జీవక్రియ రుగ్మతలు మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది అదనపు కొవ్వును కాల్చడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. పుట్టగొడుగుల వినియోగం మధుమేహంతో సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమరహిత రక్తంలో చక్కెర స్థాయిలు సమస్యాత్మకంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి సరైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. చివరగా మధుమేహాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మరియు నియంత్రణలో ఉంచుకోవడం అవసరం.

# రక్తాన్ని శుద్ధి చేసే గోంగూర పచ్చడి



గోంగూరలో ఐరన్, క్యాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ గోంగూర తీసుకుంటే జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, ఆయాసం తుమ్ములతో ఇబ్బంది పడేవారు గోంగూరను ఏదోవిధంగా... అంటే ఆహారంగానో లేక ఔషధంగానో పుచ్చుకుంటే స్వస్థత చిక్కుతుంది.

రేచీకటికి రాత్రిపూట సరిగా చూపు కనపడక పోవటం అనే నేత్ర రోగం లేదా దృష్టిదోషంతో బాధపడేవారు భోజనంలో ఆకుకూరగానో, పచ్చడిగానో, ఊరగాయగానో గోంగూర వాడితే కొంతమేరకు మంచి ఫలితం ఉంటుంది. అలాగే గోంగూర రక్తాన్ని శుద్ధి చేస్తుంది. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో రకాల విటమిన్స్, మినరల్స్ అందుతాయి. గోంగూరను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి బయటపడవచ్చు.

**గోంగూర పచ్చడికి కావలసిన పదార్థాలు**

గోంగూర - 2 కప్పులు, ధనియాలు - 1/2 టేబుల్ స్పూన్, కారం - 1/2 టేబుల్ స్పూన్, నూనె, ఉప్పు - అవసరమైనంత, ఆవాలు - 1/4 టేబుల్ స్పూన్.

**తయారీ విధానం:** శుభ్రం చేసుకున్న గోంగూరను కడాయి వేడయ్యాక అర టేబుల్ స్పూన్ నూనె వేసి నూనె వేడయ్యాక అందులో వేయాలి. అందులోనే ధనియాలు, కారం సరిపడా ఎండుమిర్చి, పచ్చిమిర్చి వేసుకోవాలి. బాగా వేగాక మిక్సీలో పచ్చడిలా గ్రైండ్ చేసుకోవాలి. ఈ పచ్చడికి మళ్లీ పోపు పెట్టి వేడి వేడి అన్నంలోకి తీసుకుంటే టేస్ట్ అదిరిపోతుంది.

# కొత్తకోడలు రాగానే సత్యనారాయణ వ్రతం ?

వ్రతాలలో సత్యనారాయణస్వామి వ్రతానికి ఎంతో విశిష్టత వుంది. అనేక కష్టాల నుంచి ... నష్టాల నుంచి ... బాధల నుంచి బయటపడేసే శక్తి ఈ వ్రతానికి వుంది. ఒక్కమాటలో చెప్పాలంటే, జీవితమనే సముద్రంలో కష్టాల సుడిగుండంలో చిక్కుకున్న వాళ్లని క్షేమంగా తీరానికి చేర్చే నావలా సత్యనారాయణస్వామి వ్రత ఫలితం పనిచేస్తుంది. సాధారణంగా ఈ వ్రతాన్ని కార్తీకమాసంలో ఎక్కువగా జరుపుకుంటూ వుంటారు.

ఇక తొలిసారిగా కొత్తకోడలు తమ ఇంట్లో అడుగుపెట్టిన సందర్భంగా, అత్తగారింటి వాళ్లు నూతన దంపతులతో సత్యనారాయణస్వామి వ్రతం చేయించడం ఆచారంగా వస్తోంది. ఎక్కడో కొంతమంది తప్ప చాలామంది ఈ ఆచారాన్ని పాటిస్తూ వుంటారు. సత్యనారాయణ వ్రతం చేసుకోకపోతే దోషంగా భావిస్తుంటారు. త్రిమూర్తుల ఏకరూపంగా సత్యనారాయణస్వామి ఈ భూమిపై ఆవిర్భవించాడని పురాణాలు చెబుతున్నాయి.

అసాధారణమైన శక్తిని కలిగిన ఈ స్వామి మహిమాన్వితుడని భక్తులు భావిస్తుంటారు. ఈ స్వామిని పూజించడం వలన త్రిమూర్తులను ప్రత్యక్షంగా సేవించిన ఫలితం దక్కుతుందని విశ్వసిస్తుంటారు. పెళ్లితో ఒక్కటైన నూతన దంపతులు కొత్త జీవితాన్ని ఆరంభిస్తారు. వాళ్ల జీవన ప్రయాణం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సుఖసంతోషాలతో సాగేలా ఆశీస్సులు అందజేయమని, త్రిమూర్తి స్వరూపుడైన సత్యనారాయణ స్వామిని వేడుకుంటూ ఈ వ్రతాన్నిచేయిస్తూ వుంటారు.

ఇక ఈ వ్రతానికి తమ గ్రామస్తులను ఎక్కువగా పిలుస్తూ వుంటారు. తమ గ్రామానికి కొత్తగా వచ్చిన కోడలు పిల్లను చూడాలని అక్కడి స్త్రీలు ఆత్రుత పడుతుంటారు. సత్యనారాయణస్వామి వ్రతానికి వచ్చిన వాళ్లు ఆ కోడలు పిల్లను చూడటం జరుగుతుంది. ఈ కారణంగా వాళ్లందరితో ఆ కోడలికి పరిచయం ఏర్పడటం వలన, ఆ తరువాత చాలాతొందరగా వాళ్లతో కలిసిపోతుంది. తనకి ఆ ఊరు కొత్త అనే విషయాన్ని కొద్ది రోజుల్లోనే మరిచిపోతుంది.

ఇలా ఒక పవిత్రమైన పూజా సమయంలో తమ కోడలను ఇతరులకు పరిచయం చేయడాన్ని అత్తింటి వాళ్లు శుభసూచకంగా భావిస్తుంటారు. కొత్తగా కోడలు పిల్ల తమ ఇంటికి వచ్చిన సందర్భంగా, సత్యనారాయణస్వామి వ్రతాన్ని చేయడం ... దానికి గ్రామస్తులను పిలవడం అనే ఆచారం వెనుకగల అర్థ ఇదే!

### స్వామి పాదం నుంచి పుట్టిన దివ్యతీర్థం

వెనుక జన్మల పాపాలను నశింపజేసి ముందుజన్మలకి కావలసిన పుణ్యఫలాలను అందించేవే పుణ్యక్షేత్రాలు. దేవతలు తిరుగాడినవిగా ... మహర్షుల తపోభూమిగా ... మహాభక్తులు దర్శించినవిగా పుణ్యక్షేత్రాలు కనిపిస్తుంటాయి. అలాంటి పుణ్యక్షేత్రాలను దర్శించినప్పుడు, సహజంగా అక్కడ ఏర్పడిన పుణ్యతీర్థాలను చూడటం కూడా జరుగుతూ వుంటుంది.

కొన్ని తీర్థాలలోని నీరు భగవంతుడి అభిషేకం కోసం మాత్రమే వాడుతుంటారు. మరికొన్ని తీర్థాలలోగల నీటిని తలపై చల్లుకోవడానికీ ... స్నానం ఆచరించడానికి అవకాశం వుంటుంది. సాధారణంగా పుణ్యక్షేత్రాలలోగల తీర్థాలు కూడా భగవంతుడి సంకల్పం కారణంగానే ఆవిర్భవించినట్టు స్థలపురాణం చెబుతుంటుంది. అలా భగవంతుడి సంకల్పంతో ఏర్పడిన తీర్థం మనకి ఖమ్మంలో కనిపిస్తుంది.

ఇక్కడి కొండపై స్వయంభువు లక్ష్మీనరసింహస్వామి ఆలయం అలరారుతోంది. తెలంగాణ ప్రాంతంలో స్వయంభువుగా లక్ష్మీనరసింహస్వామి ఆవిర్భవించిన విశిష్టమైన క్షేత్రాల్లో ఇది ఒకటిగా చెప్పబడుతోంది. మహర్షుల



కోరికమేరకు ఇక్కడ ఆవిర్భవించిన స్వామి, తన పాదభాగంతో నేలను తట్టడంతో అక్కడి నుంచి నీరు ఉద్భవించినట్టు చెప్పబడుతోంది. స్వామివారి సేవలకి మహర్షులు ఈ నీటినే ఉపయోగించారట.

కొండపై తీర్థం ఏర్పడటమే ఒక విశేషం .. ఇక ఈ తీర్థం ఎలాంటి పరిస్థితుల్లోను ఎండిపోకపోవడం మరోవిశేషం. ఈ కారణంగానే ఇది దివ్యతీర్థమనీ, స్వామి పాదముద్ర నుంచి ఉద్భవించిన మహిమాన్విత తీర్థమని భక్తులు విశ్వసిస్తుంటారు. తీర్థంగా స్వీకరిస్తూ ... తలపై చల్లుకుంటూ భక్తులు పునీతులవుతుంటారు.

### వైశాఖ మాసంలో మామిడి పండ్ల దానం

ఆధ్యాత్మిక పరంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న తెలుగు మాసాలలో వైశాఖ మాసం ఒకటిగా కనిపిస్తుంది. వైశాఖ మాసాన్ని మాధవ మాసమని అంటారు. ఈ మాసంలో లక్ష్మీనారాయణులను ఆరాధించడం వలన అనేక పుణ్య ఫలితాలు కలుగుతాయి. ఈ మాసంలో శ్రీమహా విష్ణువుకు 'తులసి'ని సమర్పించడం విశేషమైన ఫలితాలను ఇస్తుంది. ఈ మాసంలో రావిచెట్టుకు నీళ్లు పోసి ప్రదక్షిణలు చేయడం .. అనునిత్యం విష్ణు సహస్రనామాన్ని పఠించడం వలన సకల శుభాలు కలుగుతాయి.

ఈ మాసంలో చేసే దానాలు అనేక రెట్ల ఫలితాలను అందిస్తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. వైశాఖ మాసంలో ఎండలు మండిపోతుంటాయి కనుక, ఈ మాసంలో మంచినీరు .. మజ్జిగ .. నిమ్మకాయ నీళ్లు .. చెరుకు రసం దానం చేయడం వలన పుణ్యరాశి పెరుగుతుంది. ఇక ఈ మాసంలో 'మామిడి పండ్లు' విరివిగా లభిస్తాయి. అందువలన బ్రాహ్మణులకు మామిడి పండ్లను దానం చేయాలి. ఈ విధంగా చేయడం వలన, సమస్త పాపాలు నశిస్తాయనేది మహర్షుల మాట.

### ధ్రువుడికి దర్శనమిచ్చిన శ్రీమహా విష్ణువు

శ్రీమహా విష్ణువును తమ పాశురాలతో కీర్తించిన పన్నిద్దరు ఆళ్వారులలో, పోయ్ గై ఆళ్వార్ .. పూదత్తాళ్వార్ .. పేయాళ్వార్ .. తిరుమజి శైప్పిరాన్ ఆళ్వార్ .. నమ్మాళ్వార్ .. కులశేఖరాళ్వార్ .. పెరియాళ్వార్ .. తొండరడిప్పొడి ఆళ్వార్ .. తిరుప్పానాళ్వార్ .. తిరుమంగై ఆళ్వార్ .. ఆండాళ్ .. మధురకవి ఆళ్వార్ లు కనిపిస్తారు.

ఈ పన్నిద్దరు ఆళ్వారులలో ఏవైనా ఒకరు, ఏ క్షేత్రములందు స్వామివారిని కీర్తిస్తూ పాశురం చెప్పారో ఆ క్షేత్రాలు దివ్య తిరుపతులుగా ప్రసిద్ధి చెందాయి. అలాంటి దివ్య తిరుపతులలో ఒకటిగా 'తిరునాగై' (నాగ పట్టణం) కనిపిస్తుంది. తిరుమంగై ఆళ్వార్ ఇక్కడి స్వామివారిని కీర్తించారు. పూర్వం ఇక్కడ నాగరాజును స్వామివారు అనుగ్రహించాడు. ఈ కారణంగానే ఈ క్షేత్రానికి 'నాగ పట్టణం' అనే పేరు వచ్చిందని అంటారు. శ్రీమహా విష్ణువు .. ధ్రువుడికి దర్శనమిచ్చిన ప్రదేశం ఇది. స్వామివారు సౌందర్య రాజ పెరుమాళ్ గా .. అమ్మవారు సౌందర్యవల్లి తాయారు పేర్లతో పూజలందుకుంటూ వుంటారు.

### దైవానికి ఇలా నమస్కరించాలి

అనునిత్యం ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకునేవాళ్లు కొందరైతే, పర్వదినాల్లో .. విశేషమైన రోజుల్లో మాత్రమే ఆలయానికి వెళ్లి స్వామివారికి పూజాభిషేకాలు జరిపించేవాళ్లు కొందరు. ఆలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలనే ఎక్కువగా కోరుకుంటూ వుంటారు. అయితే ఈ సమయంలో భక్తులు స్వామివారికి ఎదురుగా నుంచుని ఆయన దర్శనం చేసుకుంటూ వుంటారు. అలా కాకుండా భక్తులు ఒక వైపున .. పక్కకి నిలబడాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

గర్భాలయంలోని మూలమూర్తికి కుడివైపున అర్చక స్వామి ఉండి పూజాభిషేకాలు నిర్వహించి హారతి ఇస్తాడు. అదంతా స్పష్టంగా కనిపించాలంటే, భక్తులు గర్భాలయం వెలుపల స్వామివారికి ఎడమపక్కన నిలబడవలసి ఉంటుంది. ఇక పెద్దలకి ఎదురుగా నిలబడి ఎలాగైతే నమస్కరించమో, అలాగే భగవంతుడికి కూడా ఎదురుగా నిలబడి నస్కరించకూడదు. ఒక పక్కకి నిలబడే నమస్కరించవలసి ఉంటుంది. ప్రధాన దైవానికి ఎదురుగా హనుమంతుడు .. గరుత్మంతుడు .. నంది వంటి .. ప్రతిమలు ఉంటాయి. వాటికి .. స్వామికి మధ్యలో నుంచోరాదనేది మరో కారణంగా పెద్దలు చెబుతుంటారు.

### అప్సరసలు .. పేర్లు

దేవలోక సౌందర్యంతో తాపసులను కూడా వెంటతిప్పుకున్న అప్సరసలను గురించిన కథలు ఆధ్యాత్మిక గ్రంథాలలో కనిపిస్తాయి. మహర్షులు తపస్సులను తలపెట్టడం .. ఆ తపస్సులను భగ్నం చేయడానికి దేవేంద్రుడు అప్సరసలను పంపించడం గురించిన కథలను విన్నాము. అలా మహర్షుల మనసులను మళ్లించడంలో కొంతమంది అప్సరసలు విజయాన్ని సాధిస్తే, మరికొంతమంది మహర్షుల ఆగ్రహావేశాలకి గురై శాపాలను భరించారు.

అలాంటి అప్సరసలలో రంభ .. ఊర్వశి .. మేనక .. తిలోత్తమ పేర్లు మాత్రమే చాలా మందికి తెలుసు. మిగతా అప్సరసలుగా ఘృతాచి .. సహజన్య .. నిమ్లోచ .. వామన .. మండోదరి .. సుభోగ .. విశ్వాచి .. విపులానన .. భద్రాంగి .. చిత్రసేన .. ప్రమోచన .. ప్రమ్లోద .. మనోహరి .. మనో మోహిని .. రామ .. చిత్రమధ్య .. శుభానన .. సుకేశి .. నీలకుంతల .. మన్మదోద్దిపిని .. అలంబుష .. మిశ్రకేశి .. పుంజికస్థల .. క్రతుస్థల .. వలాంగి .. పరావతి .. మహారూప .. శశిరేఖ పేర్లు కనిపిస్తాయి.

# నేడు మలేరియా దినోత్సవం



చలిజ్వరం లేదా మలేరియా , దోమల ద్వారా వ్యాపించే ఒక వ్యాధి. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్నజీవులు తమ ఆహారం కోసం తాము నివసిస్తున్న మనుషులపైనే ఆధారపడతాయి. మలేరియా ఏ విధంగా వస్తుందో కనిపెట్టినందుకుగాను ఫ్రెంచి రక్షణ వైద్యుడయిన "చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్"కు 1907లో నోబెల్ బహుమతి లభించింది. మలేరియా పరాన్నజీవి యొక్క జీవిత చక్రము, అది దోమలలో, మనుషులలో ఎలా నివసిస్తుందో తెలిపినందుకు 1902లో రొనాల్డ్ రాస్‌కు నోబెల్ బహుమతి లభించింది. సర్ రోనాల్డ్ రాస్ మలేరియా పరాన్న జీవి జీవిత చక్రాన్ని సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు కనుగొన్నాడు. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. "ప్లాస్మోడియం" అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణజీవులు. కానీ వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి.

50000 సంవత్సరాల క్రితం నుండే మలేరియా మానవజాతిని పట్టి పీడిస్తున్నది.

(2) క్రీస్తు పూర్వం 2700 మొదలుకుని చైనాలో చాలాసార్లు మలేరియాలాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి

(3). మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని marsh fever (చిత్తడి జ్వరం) అని కూడా పిలిచేవారు.

1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అల్జీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్తకణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు.

(4) దీని వలన, తరువాత కనుక్కున్న ఇంకొన్ని విశేషాల వలన ఈతనికి 1907లో నోబెల్ బహుమతి లభించింది. ఆల్ఫోన్సె కనుక్కున్న ఈ పరాన్న జీవికి ప్లాస్మోడియం అనే పేరును ఎట్టోర్ మర్చియఫవా, ఎంజెల్లో చెల్లి అనే ఇద్దరు ఇటలీ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇది జరిగిన తరువాత సంవత్సరానికి, కార్లోస్ ఫిన్లే, అనే క్యూబా డాక్టరు ఈ పరాన్న జీవులు దోమల ద్వారా వ్యాపిస్తాయని ప్రతిపాదించాడు. 1898లో సర్ రొనాల్డ్ రాస్ భారతదేశంలో పరిశోధన చేస్తున్నప్పుడు దానిని నిరూపించాడు. అందుకు గాను రొనాల్డ్ రాస్‌కు 1902లో నోబెల్ బహుమతి లభించింది.

### మలేరియా ఎలా సోకుతుంది?

మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటు వలన జరుగుతుంది. తన జీవిత చక్రాన్ని పూర్తి చేసుకోవడం కోసం మలేరియా పరాన్నజీవికి మనుషులు అవసరం. మనిషిని కుట్టినప్పుడు లాలాజలాన్ని వదులుతుంది. ఆ లాలాజలములో స్పోరోజాయిట్స్ ఉంటాయి. అవి మనిషి శరీరములోకి ప్రవేశిస్తాయి, అక్కడ నుండి అవి మీరోజాయిట్స్ గా కాలేయము, ఎర్ర రక్త కణాలలో పరిణతి చెందుతాయి. ఇలా పరిణతి చెందిన మీరోజాయిట్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అన్ని దోమలూ మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలోని ఆడ దోమల వల్ల మాత్రమే మనుషులకు వ్యాధి సోకుతుంది.

ఇతర మార్గాల ద్వారా కూడా ఈ వ్యాధి సోకవచ్చు. గర్భంలో ఉన్న శిశువుకు తల్లినుండి వ్యాధి రావచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన, లేదా వ్యాధిగ్రస్తునికి వాడిన సిరంజిని వాడడం వలన కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది.

### ఈ పరాన్నజీవులు మనుషులలో ఎలా బ్రతుకుతాయి?

మనుషులలోకి వచ్చిన ప్లాస్మోడియాన్ని స్పోరోజోయిట్స్ అని పిలుస్తారు. మనుషులలోకి ప్రవేశించిన వెంటనే ఇవి కాలేయంలోకి వెళ్ళి, అక్కడ తమ సంతతిని వృద్ధి పరుచుకుంటాయి. అప్పుడే అవి మెరొజోయిట్ దశకు చేరుకుంటాయి. మెరొజోయిట్స్ దశలో ఉన్న ప్లాస్మోడియం ఎర్ర రక్తకణాలలో చేరతాయి. అక్కడ మరలా మరిన్ని మెరొజోయిట్స్ ని సృష్టిస్తాయి. వాటి సంతతి అలా పెరిగిపోయి, ఎర్ర రక్తకణాలలో ఏ మాత్రం ఇమడలేక వాటిని బద్దలు చేసుకుని బయటకు వచ్చేస్తాయి. సరిగ్గా ఈ దశలోనే వ్యాధిసోకిన మనిషి బాగా నీరసంగా కనిపిస్తాడు. జ్వరం కూడా వస్తుంది. ఇలా కొన్ని రోజుల పాటు జరుగుతూ ఉంటుంది. దీనిని పరోక్సిసం అని అంటారు, అనగా హటాత్తుగా జరిగే దాడి.

అయితే పైన చెప్పిన ప్లాస్మోడియంలలో ప.వివాక్స్, ప.ఒవేల్ కాలేయంలో ఎక్కువ సేపు ఉంటాయి. అవి కాలేయంలో ఉన్నంత సేపు మనిషి బాగానే కనిపిస్తాడు, కానీ లోపల అవి వాటి సంతతిని వృద్ధి చేసుకుంటాయి. దీనిని నిద్రాణ దశ "అని అనుకోవచ్చు. కొన్ని వారాలు లేదా నెలల తరువాత ప్లాస్మోడియం కాలేయం నుండి మెల్లగా రక్తంలోకి ప్రవేశిస్తుంది. ఈ సమయంలోనే మనిషికి జ్వరం లక్షణాలు కనిపిస్తాయి.

ప.ఫల్సిపరుం అన్నింటి కన్నా భయంకరమయిన మలేరియా. ఇది రక్తంలో వ్యాప్తి చెందటం వలన మనిషి ఆరోగ్యం మరింత క్షీణిస్తుంది. అంతేకాదు, దీని వలన ఎర్ర రక్తకణాలు బంకగా తయారయ్యి రక్తనాళాలకు అడ్డుపడతాయి. దీని వలన ఇతర అంగాలు దెబ్బతినే అవకాశం ఉంది.

### మలేరియాలోని మూడు రకాల దశలు

**చల్లని దశ:** జ్వరం ప్రారంభ దశల్లో చిహ్నం ఇది జ్వరం యొక్క ఒక ప్రాథమిక భావన. **దాడి దశ:** ఈ దశలో రోగి చాలా వెచ్చగా వున్నట్లుండి దగ్గర దగ్గర 40 డిగ్రీల వరకు జ్వరం కలిగి వుంటాడు.

**చెమట దశ:** ఈ దశలో రోగి వెచ్చదనం తగ్గుతున్నట్లు వుండి జ్వరం 40 డిగ్రీల నుండి క్రమంగా తగ్గి రోగి శరీరం నుండి చెమట ప్రారంభం అవుతుంది, రోగికి జ్వరం తగ్గి చల్లగా అవుతాడు. ఈ మూడు దశలు మలేరియా యొక్క రకాన్ని బట్టి, 24, 48 లేదా 72 గంటల వ్యవధిలో పునరావృతం అవుతాయి. మలేరియా పరాన్నజీవి యొక్క తదుపరి జీవితం చక్రంలో భాగంగా ఎర్ర రక్త కణాల విడుదల/పగులుట వలన రోగికి జ్వరం ఎక్కువ అవుతుంది

### మలేరియా ఏయే ప్రాంతాలలో వ్యాప్తిలో ఉంది?

మలేరియా పీడిత ప్రాంతాలు ఎర్రరంగులో ఉన్నాయి.

గర్భవతులు, చిన్నపిల్లలు ఎక్కువగా ఈ వ్యాధిబారిన పడతారు. ప్రపంచ జనాభాలో 40% మంది మలేరియా పీడిత ప్రాంతాలలో నివసిస్తున్నారు.

**మలేరియా పీడిత ప్రాంతాలు ఇవి:**

ఆఫ్రికా, ఆసియా (ఎక్కువగా భారతదేశం, మధ్యప్రాచ్యం, దక్షిణాసియాలలో)

హిస్పానియోల, మధ్య, దక్షిణ అమెరికా, తూర్పు యూరోపు, దక్షిణ పసిఫిక్ ప్రాంతాలు.

ప్రతీ సంవత్సరం 30,00,00,000 నుండి 50,00,00,000 మంది వరకు మలేరియా బారిన పడుతున్నారు. ప్రతీ సంవత్సరం 10,00,000 నుండి 20,00,000 వరకు ప్రజలు మలేరియా వలన మరణిస్తున్నారు. చనిపోతున్నవారిలో 90% మంది ఆఫ్రికావారే. అందులో సింహభాగం చిన్నారులే. ఆఫ్రికాలో 20% మంది పిల్లలు మలేరియా వలన 5 ఏండ్ల లోపే చనిపోతున్నారు. ఒకవేళ చనిపోక బ్రతికి ఉన్నా, వారి మెదడు దెబ్బతిని ఇతరుల మాదిరిగా తెలివితేటలతో ఉండలేరు.

ఈ మరణాలను ఆపవచ్చు. మలేరియాను మందులవలన గానీ లేదా దోమల వ్యాప్తిని అడ్డుకోవడం వలన కానీ అరికట్టవచ్చు. యూనిసెఫ్ ప్రకారం పెద్దలలో మలేరియాను తొలగించటానికి కావలసిన మందుల ఖర్చు కేవలం 100 రూపాయలే. మలేరియా ఎక్కువగా పేద దేశాలలోని ప్రజలకు సోకుతుంది. వారి వద్దగానీ, ఆ దేశ ప్రభుత్వాల వద్దగానీ ఆ మందులు కొనే స్తోమత లేదు.


### భారతదేశంలో మలేరియా

భారతదేశంలో ఏటా మలేరియాతో లక్ష మంది మరణిస్తున్నారు.చాలా ప్రాంతాలలో (సముద్ర మట్టం నుండి 1800మీ. పైగా ఎత్తు ఉన్నవీ, కొద్ది తీర ప్రాంతాలూ మినహాయించి) మలేరియా వ్యాధి ప్రబలంగా ఉంది. ప్రతి 5 నుండి 7 సంవత్సరాల పరిధిలో ఈ వ్యాధి ప్రబలి ఎక్కువ మందికి సోకుతున్నది. 1990-93 మధ్య కాలంలో దీనివలన 500 నుండి 600 మిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా వేయబడింది. 1977-97 మధ్య కాలంలో దేశం మొత్తం ఆరోగ్యరంగం బడ్జెట్‌లో దాదాపు 25% వరకు మలేరియా నివారణ నిమిత్తం ఖర్చు చేయబడింది. 1997 ఇది మరింతగా పెంచారు. సంవత్సరానికి 60 మిలియన్ డాలర్ల వరకు మలేరియా నివారణ నిమిత్తం ఖర్చు చేయసాగారు. ఇందులో 70 నుండి 80% వరకు క్రిమి సంహారక మందులపైనే ఖర్చవుతున్నది.

(7) 1946 నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో "జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం" మొదలయ్యింది. డి.డి.టి చల్లడం పని ఉధృతం చేయడం ద్వారా పదేళ్ళలో ఈ వ్యాధిని తుడిచిపెట్టడం సాధ్య మని అనుకొన్నారు. కాని 1965లో ఈ వ్యాధి మరల విజృంభించింది. మలేరియా క్రిములు డి.డి.టి. మందుకు నిరోధ శక్తి ఏర్పరచు కోవడమే ఇందుకు ముఖ్య కారణంగా భావిస్తు న్నారు. తరువాత చర్యలను మార్చి తీవ్రమైన కొన్ని క్రిములను అరికట్టే చర్యను ప్రారంభిం చారు. ఇది కొంత వరకు సత్ఫలితాలను ఇచ్చింది. కాని మళ్ళీ 1994లో పెద్దయెత్తున మలేరియా కేసులు నమోదయ్యాయి.

(8)జాతీయ మలేరియా పరిశోధనా సంస్థ, National Academy of Vector Borne Diseases ఈ ప్రయత్నంలో ప్రధానపాత్ర నిర్వహిస్తున్నాయి.

### (9) మలేరియాను ఈ విధంగా గుర్తించండి



మలేరియా సోకిన 10 నుండి 30 రోజులలో జ్వరం రావచ్చు (అంటే ప్లాస్మోడియం రక్తంలోకి చేరిందన్నమాట). ఆ తరువాత ఇంకో వారం రోజులకుగానీ వ్యాధి లక్షణాలు కనిపించవు. కొంతమందికి మలేరియా సోకిన సంవత్సరానికిగానీ వ్యాధి లక్షణాలు కనిపించవు. ఎక్కువ మందికి 10 నుండి 30 రోజులలో జ్వరం వస్తుంది. మలేరియా సోకినప్పుడు జ్వరం హటాత్తుగా వస్తుంది. జలుబు చేసిందేమోనన్న అపోహను కలుగజేస్తుంది. జ్వరం వచ్చినప్పుడు ఊపిరి తీసుకోవటం కష్టమవుతుంది.

**కొని లక్షణాలు:**

కీళ్ళ నొప్పులు, తలనొప్పి, వాంతులు, ఓపిక లేకపోవటం లేక మగతగా అనిపించటం, రక్తహీనత (ఎర్ర రక్తకణాల క్షీణత), చర్మం పచ్చగా మారటం, దగ్గు, కాలేయం పెరుగడం, అతిగా చెమట పట్టడం, అతిగా చలి పుట్టడం, కోమాలోకి వెళ్ళిపోవడం, గుండెకొట్టుకునే వేగం తగ్గటం.

**వ్యాధినిర్ధారణ:** ఎర్ర రక్తకణాలలో మలేరియా పరాన్న జీవులను చూపిస్తున్న గీంసా ద్రావకం.

సాధారణంగా మలేరియా పీడిత ప్రాంతాలలో మలేరియా లక్షణాలు కనిపిస్తే, అప్పుడు ఆవ్యాధి మలేరియా అనే నిర్ధారించవచ్చు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. ఈ పరీక్షను గీంసా బ్లడ్ స్మీయర్ అని పిలుస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడగలుగుతారు. ఆ జీవులు ఎర్ర రక్తకణాలను నాశనం చేయడం మనకు కనిపిస్తుంది. ఈ రకమయిన పరీక్ష చాలా తేలికయినది, ఖర్చులేనిది. కాకపోతే సరయిన సూక్ష్మదర్శిని వాడకపోయినా, ద్రావకం సరిగ్గా లేకపోయినా పరీక్షించే వ్యక్తికి ప్లాస్మోడియం కనిపించకపోవచ్చు. ఇంకా ఖరీదయిన పరీక్షలు కూడా ఉన్నాయి. కానీ వాటిని పెద్దగా ఎవరూ వాడరు. తీసుకున్న మందులు వ్యాధిని నయం చేయనప్పుడు ఈ తరహా ఖరీదయిన పరీక్షలు చేస్తారు.

### మలేరియా చికిత్సా విధానం

వ్యాధిగ్రస్తునికి సోకిన మలేరియా ఏ రకమో తెలుసుకొని దానికి తగ్గట్లుగా మందులు ఇవ్వవలెను. ఒక రకం ప్లాస్మోడియానికి పనిచేసిన మందు వేరొక దానికి పని చేయకపోవచ్చు. ఒకవేళ ఏరకమయిన మలేరియా సోకిందో తెలియనప్పుడు ఫల్సిపరుం మలేరియా సోకిందనే అనుకోవాలి, ఎందుకంటే అది అన్నిటికంటే భయంకరమయిన మలేరియా కాబట్టి. అప్పుడు వ్యాధిగ్రస్తునికి ఫల్సిపరుం మలేరియాకు ఇవ్వవలసిన మందునే ఇవ్వాలి. వ్యాధిగ్రస్తుడు ఉన్న ప్రదేశాన్ని బట్టి కూడా ఇవ్వవలసిన మందు మారుతుంది. ఆఫ్రికాలో ఇచ్చే మందులు అమెరికాలో ఇచ్చే మందులు వేరుగా ఉంటాయి. డాక్టర్లు ఎప్పటికప్పుడు తమ ప్రాంతంలో మలేరియా ఏవిధంగా ఉందో పరిశీలిస్తూ ఉండాలి. కొన్నిసార్లు ఆయా ప్రాంత ప్రజానీకం మలేరియా మందులకు అలవాటు పడిపోవచ్చు. కాబట్టి డాక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకొని చికిత్స చేయవలెను.

ఒకప్పుడు మలేరియా చికిత్సకు క్లోరోక్వైన్ వాడేవారు. కానీ రానురాను మలేరియాను ఇది ఎంతమాత్రం నయం చేయలేక పోవటం వలన క్వైన్ మరియూ దాని ప్రత్యామ్నాయాలయిన క్వైనాక్రిన్, క్లోరోక్విన్, ప్రైమాక్విన్ వాడుతున్నారు. ఇప్పుడు క్వింగ్ షాహు అనే చైనీస్ మందు నుండి తయారుచేసిన ఆర్టిసునేట్, ఆర్టిమీతర్ అనే సూది మందులు, బిళ్ళలు ఇస్తారు.

### (10) మలేరియాను ఎలా నివారించాలి?

మలేరియాకు అన్నిటి కంటే మంచి చికిత్స, అది రాకుండా నివారించడమే, మలేరియాను మూడు రకాలుగా నివారించవచ్చు, దోమలను అదుపుచేయడం, దోమలు మిమ్మల్ని కుట్టకుండా చూసుకోవడం, దోమకాటుకు గురయితే సరయిన మందులు తీసుకోవడం, దోమలను అదుపుచేయడం.

దోమలను అదుపుచేయడం అనేది చాలా మంచి పద్ధతి. ఇదికూడా ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటుంది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు దోమలను అరికట్టటానికి డైక్లోరో డైఫినైల్ ట్రైక్లోరోఈథేన్ (డి.డి.టి) అనే క్రిమి సంహారక మందును వాడేవారు. ఇది చాలా తక్కువధరలో లభిస్తుంది, బాగానే పనిచేస్తుంది. మనుషులకు కూడా పెద్దగా అపాయం కాదు. కానీ ఇది పర్యావరణంలో ఎక్కువసేపు ఉండి కాలుష్యాన్ని పెంచి, తద్వారా దీర్ఘకాలంలో కీడును కలుగ చేస్తుందని కనుగొన్నారు. కానీ ఈ వాదన మలేరియాకు గురికాని ధనిక దేశాలలో మాత్రమే వినిపిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా డి.డి.టిని వాడమనే చెబుతుంది. ఎందుకంటే ప్రతీ నిముషానికి ఇద్దరు చిన్నారులు మలేరియా వలన మరణిస్తున్నారు. దీని ముందు డి.డి.టి చేసే హాని చాలా తక్కువ. కానీ వచ్చిన చిక్కల్లా కొన్ని ప్రాంతపు దోమలు ఈ డీడీటీని తట్టుకునే సామర్థ్యం పెంచేసుకున్నాయి. ఈ క్రింది ప్రాతాలలో డి.డి.టితో దోమలను అరికట్టడం చాలా కష్టమయిపోతుంది:

భారతదేశము, శ్రీలంక, పాకిస్తాన్, టర్కీ, మధ్య అమెరికా.

ఈ ప్రాంతాలలో వేరే మందులు వాడాలి. కానీ అవి ఖరీదయినవి. అవి ఆర్గానో ఫాస్ఫేట్ లేదా కార్బమేట్ మొదలయిన క్రిమిసంహారక మందులు.

### దోమలు కుట్టకుండా చూసుకోవడం

మలేరియాను మోసుకువెళ్ళే దోమలు తెల్లవారుతున్నప్పుడు లేదా చీకటి పడుతున్నప్పుడు వస్తాయి. ఆ సమయంలో జాగ్రత్తగా ఉంటే సరిపోతుంది. దోమలను తరిమి వేసేందుకు ఉపయోగపడే దోమతెరలను వాడాలి. పొడుగు చేతులున్న చొక్కాలు ధరించాలి. దోమలు మురుగు నీటిలో లేదా చెత్తలో గుడ్లు పెడతాయి కాబట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఎక్కడయినా మురుగునీరు బహిరంగంగా కనిపిస్తే, దాని మీద కిరోసిన్ పొరలా చల్లాలి. ఇది గుడ్లను దోమలుగా ఎదగకుండా చేస్తుంది.

### దోమకాటుకు గురయితే సరయిన మందులు తీసుకోవడం

మలేరియా పీడిత ప్రాంతాలలో నివసించేవారు ప్రొఫైలాక్సిస్ అనే మందును మలేరియా రాకుండా వాడవచ్చు. ఈ మందు కొంచెం ఖరీదయినదే. అంతేకాదు, కొన్ని ప్లాస్మోడియాలు ఈ మందును కూడా తట్టుకునే శక్తి పెంచేసుకున్నాయి. కాబట్టి ప్రొఫైలాక్సిస్ తీసుకున్నప్పటికీ మలేరియా వచ్చే అవకాశం ఉంది. ఈ మందును ఎక్కువగా మలేరియా పీడిత ప్రాంతాలను సందర్శించేవారు వాడుతూ ఉంటారు. ప్రొఫైలాక్సిస్ మందుని మలేరియా పీడీత ప్రాంతాలకు వెళ్ళే ముందూ, వచ్చిన తరువాత 4 వారాల వరకూ వాడితే మంచి గుణము కనిపిస్తుంది.

# రాష్ట్రంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన ముఖ్యమంత్రి జగన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని పంచాయతీ రాజ్ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విచ్ఛిన్నం చేసారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆరోపించారు బుధవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి మండలం మాకవరం గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 13371 పంచాయతీలు 660 మండల ప్రజా పరిషత్తులు,13 జిల్లా పరిషత్ లు 106 మున్సిపాలిటీ నగర పంచాయతీ లు 17 మునిసిపల్ కార్పొరేషన్ లు ఉన్నాయని వాటికి చట్టబద్ధంగా ఎన్నికలు జరిగినప్పటికీ నిధులు, విధులు, నియామకాలు లేక అన్ని వ్యవస్థలు ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్నాయని భీశెట్టి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేరే పథకాలకు మళ్లింపు చేసి పంచాయతీ రాజ్ వ్యవస్థ ను నవ్వుల పాలు చేసారని పంచాయతీ సర్పంచ్ లు తమ సమస్యలు ముఖ్యమంత్రికి ఎన్ని సార్లు విన్నవించు కున్నా కనీసం స్పందించలేదని,జిల్లా పరిషత్తు ఛైర్మన్ లకు కూడా పనిలేని పరిస్థితి ఏర్పడిందని, రాజ్యాంగ వ్యవస్థ లను జగన్మోహన్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చోవడం కూడా విచిత్రంగా ఉందని అన్నారు.

మాకవరం సర్పంచ్ మొవ్వ నూకరాజు మాట్లాడుతూ సర్పంచ్ గా ఎన్నిక అయితే గ్రామానికి మంచి సేవలు అందించవచ్చని ఊహించుకున్నానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంచాయతీ రాజ్ వ్యవవస్థ ను ఇంతగా నవ్వుల పాలు చేస్తారని ఊహించలేదని,అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి గెలిచిన ప్రజా ప్రతినిధులు అందరినీ అవమానించారని ఆవేదన వ్యక్తంచేశారు, జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎక్కడా ప్రభుత్వం ఒక్క సమావేశం కూడా నిర్వహించ లేదని ఆరోపించారు, ఈ సమావేశంలో తుమ్మపాల మాజీ ఎంపిటిసి కనుబుడ్డి నరసింగరావు , పౌర వేదిక ప్రతినిధి కొలసాని రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో కొణతాల





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కశింకోట మండలంలో తాళ్లపాలెం ఊగ్గినపాలెం గ్రామాల్లో జరిగిన ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ఉపాధి హామీ కూలీలతో జరిగిన సమావేశంలో కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో మండల స్థాయి నాయకులు పలువురు ఉపాధి హామీ కూలి పనికి వచ్చిన ఆడవారు మాట్లాడుతూ అయా గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు వారి వారి సమస్యలను తెలుపుకొని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా గ్రామ సమస్యలను మా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణను కోరారు.రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు మీరు చేస్తున్న పనికి ఆహార పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పథకంలో భాగంగా ప్రస్తుతం ఏదైతే 300 రూపాయలు మీకు అందుతుందో దానికి మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 400 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఒక్క ఛాన్స్ అని అధికారం వచ్చాక తల్లిని చెల్లిని మెడపట్టుకొని బయటకు గెంటేసిన దుర్మార్గుడు ఎవరైనా ఉన్నారు అంటే అది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అటువంటి వాడు ప్రజలను ఏ విధంగా చూసుకుంటాడని సొంత తల్లినే గెంటేసిన జగన్ కి ముఖ్యమంత్రి అయ్యే అర్హత లేదని అన్నారు.మద్యపానం నిషేధం అని చెప్పి ఓట్లు అడిగిన ముఖ్యమంత్రి నిషేధం చేయలేదు సరి కదా తనే సొంతంగా బినామీ పేర్లతో అధిక ధరలతో సారా వ్యాపారాలు చేస్తున్నాడని అటువంటి ముఖ్యమంత్రికి మరల ఓటు అడిగే హక్కు లేదని మీ ప్రాంతంలో విస్సన్నపేటలో 600 ఎకరాలు భూ కబ్జా చేసిన మంత్రి మీకేం చేశాడో ఒక్కసారి ఆలోచించుకోవాలని ఎక్కడ చూసినా భూకబ్జాలు , మైనింగ్ వ్యాపారాలే తప్ప అభివృద్ధి లేదని అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ఆడపిల్లల పెళ్లి సమయంలో లక్ష రూపాయలు పెళ్లి కానుకగా ఇవ్వబడునని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు జిల్లా మొత్తం ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని మరియు వంటింటి మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని తెలియజేశారు.కనుక గాజు గ్లాస్ గుర్తుపై అలాగే కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ ఆరోపణలు.. స్పందించిన ఖర్గే



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ నేత శామ్ పిట్రోడా వంశపారంపర్య పన్ను వ్యాఖ్యల నేపథ్యంలో ఆ పార్టీపై బీజేపీ నేతలు విమర్శలు సంధిస్తున్నారు. ఆ క్రమంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. బుధవారం కేరళలో అయన విలేకర్లతో మాట్లాడుతూ.. శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై బీజేపీ చేస్తున్న ఆరోపణలను ఆయన తొసిపుచ్చారు. బీజేపీ వాళ్లు ఆరోపిస్తున్నట్లు ఆ ఉద్దేశ్యం తమకు లేదన్నారు.

అయినా శామ్ పిట్రోడా ఆలోచనను తమపై ఎందుకు రుద్దుతున్నారంటూ బీజేపీ నేతలను ఖర్గే ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇదంతా ఎన్నికల్లో విజయం సాధించడం కోసం బీజేపీ చేస్తున్న కుయుక్తులని ఆయన అభివర్ణించారు. ఇక కాంగ్రెస్ పార్టీలో మరో సీనియర్ నేత జై రాం రమేష్ సైతం స్పందించారు. పిట్రోడా వ్యాఖ్య లతో పార్టీకి సంబంధమే లేదన్నారు.

ఇక శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడుతుంది. దేశాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకుందని ఆరోపించింది. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారంలో శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై తమదైనశైలిలో విరుచుకు పడ్డుతు న్నారు. ఏప్రిల్ 26వ తేదీన లోక్‌సభ ఎన్నికల రెండో దశ పోలింగ్ జరగనుంది. అలాంటి వేళ.. పిట్రోడా వ్యాఖ్యలను ప్రత్యర్థి పార్టీ బీజేపీ ఆయుధంగా మలుచుకుంది.

ఇక రాజీవ్ గాంధీకి అత్యంత సన్నిహితుడైన శామ్ పిట్రోడా తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అమెరికాలో వంశపారంపర్య పన్ను అమలవుతుందన్నారు. అదే తరహా పన్ను భారత్‌లో తీసుకు రావాలన్నారు. అంటే.. అమెరికాలో ఓ వ్యక్తి 100 మిలియన్ డాలర్ల సంపద కలిగి ఉన్నాడు. అతడు మరణిస్తే.. అతడి ఆస్తిలో 45 శాతం అతడి వంశాంకురానికి చెందుతుంది.

అంటే అతడి పిల్లలకు వారసత్వంగా సంక్రమిస్తుంది. మిగిలిన 55 శాతం ప్రభుత్వం తీసుకుంటుంది. అయితే శామ్ పిట్రోడా వ్యాఖ్యలు ఎన్నికల వేళ.. ప్రత్యర్థి పార్టీలకు అంది వచ్చిన అవకాశంగా మారింది. అంతే రెండో దశ ఎన్నికల ప్రచారంలో బీజేపీకి ఆ వ్యాఖ్యలు ప్రచారంగా మారాయి. మరోవైపు శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ అంతగా అంటి ముట్టనట్లుగా వ్యహరిస్తుంది.

# బర్డ్‌ఫ్లూ నిరోధానికి 12 చోట్ల తనిఖీ కేంద్రాలు



చెన్నై: కేరళలో బర్డ్‌ఫ్లూ కారణంగా కోళ్లు, బాతులు వందల సంఖ్యలో చనిపోవడంతో ఆ వ్యాధి రాష్ట్రంలో ప్రవేశించకుండా ఉండేందుకు 12 చోట్ల వెటర్నరీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కేరళలోని ఆళపుళా జిల్లాలో ఓ బాతుల పెంపకం కేంద్రంలో సోకిన బర్డ్ ఫ్లూ కారణంగా ఒకే సమయంలో వెయ్యికి పైగా బాతులు మరణించాయి.. దీంతో ఆ ప్రాంతానికి కిలోమీటర్ చుట్టూ పెంచుతున్న కోళ్ళు, బాతులను, కాడై పక్షులను నాశనం చేయడానికి వెటర్నరీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ పరిస్థితులలో కేరళ రాష్ట్రాన్ని ఆనుకుని ఉన్న రాష్ట్ర సరిహద్దుల్లో ప్రభుత్వం నిఘా ఏర్పాటుచేసింది. ఆ మేరకు తెన్‌కాశి జిల్లా పులియరై చెక్‌పోస్ట్ వద్ద వెటర్నరీ అధికారులు కేరళ నుంచి వస్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

ఇదే విధంగా కోయంబత్తూరు, నీలగిరి, కన్నియాకుమారి జిల్లా సరిహద్దులలోనూ కేరళ నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. కేరళకు చేరువుగా ఉన్న రాష్ట్ర సరిహద్దుల్లో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి కేరళ నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కేరళ నుంచి లారీలలో వచ్చే కోళ్లు, బాతులు, కోడిగుడ్లను తిప్పిపంపుతున్నారు. కేరళ నుండి కాయగూరల లోడుతో వచ్చే వాహనాలను కూడా రాష్ట్రంలోకి అనుమతించడం లేదు. కేరళ మీదుగా వచ్చే లారీలు, ట్రక్కులపై వెటర్నరీ అధికారులు క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తున్నారు. కేరళకు ఫారమ్ కోళ్లను తీసుకెళ్ళి తిరిగొచ్చే లారీలను, వ్యాన్‌లపై కూడా క్రిమి సంహారక మందులు చల్లుతున్నారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద వెటర్నరీ విభాగానికి చెందిన నలుగురు అధికారులు, సూపర్‌వైజర్లు షిఫ్ట్‌పద్ధతిలో డ్యూటీ చేస్తున్నారు. కేరళ నుండి వచ్చే ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన మీదటే వాటిని రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు.

# ఆడారికి పెరుగుతున్న జనాదరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ నియోజకవర్గంలో వార్ వన్ సైడే అన్నట్టుగా వుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే గణబాబు పై ఉన్న ప్రజావ్యతిరేకం పశ్చిమ నియోజక వర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్న ఆడారి ఆనంద్ కుమార్ కి సానుకూలత పెంచింది. ప్రజానీకమంతా ఆడారికి చూపుతున్న అభిమానం చూస్తుంటే, వైసీపీ అభ్యర్థి ఆనంద్ విజయం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. వివిధ సంఘాలు స్వచ్ఛందంగా మద్దతు తెనుపుతున్నారు. సానుకూల పవనాలు వీస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రచారంలో దూసుకుపోతు న్నారు. ఒక వైపు పశ్చిమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తుండగా, మరో వైపు ఆడారి సతీమణి ఆడారి మాలతి, సోదరీమణులు రమా కుమారి, సుజాత లు ప్రచారంలో మునిగిపోయారు. ఏ ఇంటిని వదలకుండా ఇంటింటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుస్తూ, అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు. 14 వార్డుల్లో ప్రతి గడపకి వెళ్తూ, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, విద్య, వైద్య సేవలు గురించి వివరిస్తూ, ఎమ్మెల్యే గా ఒక్కసారి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**వైసీపీ లో చేరిన తరువాత...**

జగన్ మోహన్ రెడ్డి పాలనా విధానాలు , సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి వైసీపీలో చేరిన నాటి నుండి పార్టీలో క్రియాశీలంగా ఉంటూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూసారు ఆడారి. పార్టీ చేపట్టిన జాబ్ మేళాలకు ఇతోదికంగా సాయం చేసిన ఆయన ఎంతోమంది నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించారు. జగనన్న అడుగులో అడుగేస్తు, ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో ఆడారి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గం ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. నియోజకవర్గం ప్రజల్లో కూడా ఆడారికి ఒక్క ఛాన్స్ ఇద్దామన్న ఆలోచన ఉందన్నది నిర్వివాదాంశం. ధనంపంచి ఓటర్లను ఆకర్షించడం చాలా మంది చేస్తుంటారు. కానీ ప్రేమభిమనాలు పంచి ప్రజల అభిమానాలు, ఆప్యాయతలు సంపాదించడం అందరి వల్ల కాదు. అది ఒక్క ఆడారి వల్లే సాధ్యం అని నిరూపించారు. ప్రతి కుటుంబానికి తను ఒక కుటుంబ సభ్యుని వలే, వాళ్ళతో మమేకం అవుతూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. అందుకే ఆడారి ఆనంద్ అంటే జనంలో క్రేజీ.

**సిట్టింగ్ ఎమ్మెల్యే పై వ్యతిరేకిత :**

కూటమి అభ్యర్థి గణబాబు వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే గా వున్నారు. ఈ పది సంవత్సరాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదని స్థానికుల్లో ఆవేదన ఉంది. గతంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనులు కూడా తన ఘనతగా చెప్పుకుంటున్న గణబాబు, నియోజకవర్గం ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యం చేసారన్న ఆరోపణలు ఉన్నాయి. కరోనా, ఎల్ జీ పాలిమర్స్ వంటి విపత్తుల సమయంలో కనీసం పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. రెండు దఫాలు ఎమ్మెల్యే గా గెలిపించిన ప్రజల కష్ట సుఖాల్లో తోడుగా నిలబడలేదు సరిగా, విపత్కర పరిస్థితుల్లో మొహం చాటేయడం పై నియోజకవర్గ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

**సరైన సమయంలో..**

ఈ క్రమంలో ప్రజలకు అండగా తానున్నానని ఆడారి ఆనంద్ కుమార్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రెండున్నరేళ్ళ క్రితం నియోజకవర్గం ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. విద్య, వైద్యానికి సంబంధించిన అవసరాలకు సొంత నిధులు ఇచ్చి ఆదుకున్నారు. పెన్షన్ అందని అనేకమందికి పింఛన్ లు ఇస్తూ, చాలామందికి ఆదుకున్నారు.

**ఆడారి విజయంతో ప్రజల జీవితాల్లో వెలుగులు**

**ఆనంద్ సతీమణి ఆడారి మాలతి**

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి గా బరిలో ఉన్న ఆడారి ఆనంద్ కుమార్ ని గెలిపిస్తే, అందరి జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆడారి సతీమణి ఆడారి మాలతి అన్నారు. 89వ వార్డు పరిధి కొత్తపాలెం ప్రాంతంలో వార్డు అధ్యక్షులు ఐతంశెట్టి రేణుక గోపాలకృష్ణ (గోపి), వార్డు ఇంచార్జ్ దొడ్డి కిరణ్, ఆధ్వర్యంలో, కో అబ్జర్వర్ పేడాడ రమణి కుమారి గారితో కలిసి ఇంటింట ప్రచారం చేశారు. వార్డులో స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడారి ఆనంద్ శాసన సభ్యుడు అయితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. అలా జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకి సూచించారు. ఆడారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే, నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతారని భరోసా ఇచ్చారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చూసి ఓటు వెయ్యాలని ఆకాంక్షించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో జనంలోకి మనం




**విజయనగరం:** పోస్టల్ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలు, ఖాతాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. జనంలోకి మనం కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం పట్టణంలో పోస్టల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెడ్ పోస్టాఫీసు ఆవరణలో ప్రత్యేక మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. 10 సంవత్సరాల లోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతా, మహిళల కోసం మహిళా సమ్మాన్ ఖాతాలు అందరికీ అందుబాటులో ఉన్నాయని, వీటని వినియోగించుకోవాలని కోరారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఖాతా ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాలకు రాయితీలను పొందవచ్చునని తెలిపారు. ఆధార్ మరియు తపాల జీవిత బీమా సౌర్యాలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.నూకరాజు, అసిస్టెంట్ సూపరింటిండెంట్ ఆఫ్ పోస్ట్స్ పి.సుందరనాయుడు, హెడ్ పోస్ట్‌మాష్టర్ యు.గణపతిరావు, ఐపిపిబి మేనేజర్ సిహెచ్ సతీష్, పిఆర్ఐ ఇ. శంకరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజుల్లో ఇతర రాష్ట్ర కార్మికులకూ సెలవు


**విజయనగరం:** మన రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులకు, ఆయా రాష్ట్రాలలో జరిగే ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు ఉపకార్మిక కమిషనర్ ఎన్.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో ఏప్రెల్ 19, కర్నాటకలో ఏప్రెల్ 26, మే 7, తెలంగాణలో మే 13, ఛత్తీస్‌ఘడ్‌లో ఏప్రెల్ 19, ఏప్రెల్ 26, మే 7, ఓడిషాలో మే 13, మే 20, మే 25, జూన్ 1, పాండిచ్చేరిలో ఏప్రెల్ 19న ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మన పొరుగు రాష్ట్రాలకు చెందిన కార్మికులు మన రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, వారంతా తమ స్వస్థలాలకు వెళ్లి ఓటుహక్కును వినియోగించుకొనేందుకు ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే తేదీల్లో వారికి వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

## జనసేనలోకి చేరిన పలువురు వైసీపీ నాయకులు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మున్సిపాలిటీ 19వ వార్డ్ ఎర్రవరంకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పిట్టా శ్రీను తన అనుచర వర్గంతో కలిసి వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు వీరికి యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ వార్డు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,కాండ్రకోట చిరంజీవి,నియోజకవర్గ కోర్ కమిటీ కో ఆర్డీనేటర్ పల్లా సత్యనారాయణ, చిట్టిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ చదువుతున్న విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ ను అందజేసిన కాగ్నిజెంట్ ఫౌండేషన్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ చదువుతున్న 11 మంది విద్యార్థులకు కాగ్నిజెంట్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్షిప్ ను అందజేసింది. ఒక్క విద్యార్థికి 70 వేల రూపాయలు చొప్పున వీటిని విద్యార్థుల ఖాతాల్లో జమ చేశారు. 2022-24 విద్యా సంవత్సరంలో బిఈడి స్పెషల్ ఎడ్యుకేషన్ అభ్యసిస్తున విద్యార్థులకు ఈ ప్రతిష్టాత్మకమైన స్కాలర్షిప్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను తన కార్యాలయంలో విసి ఆచార్య పీవీ జి డి ప్రసాద్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, విద్యా విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు, డాక్టర్ నాగరాజా కుమారి అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న సీఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం, భాజపా, జనసేన పార్టీల అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ కుటుంబ సభ్యులతో బుధవారం శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సీఎం రమేష్ కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి జయవీర్ సీఎం రమేష్ ని, సాదరంగా ఆహ్వానించారు. సీఎం రమేష్ దంపతులను శాలువతో ఘనంగా సత్కరించారు. పూలమాల వేసి మెమొంటో అందజేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంటు తెదేపా కూటమి ఉమ్మడి అభ్యర్థి అయిన సీఎం రమేష్ గారి నామినేషన్ సందర్భంగా శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారని, వారికి అమ్మవారి దివ్య ఆశీస్సులు కలిగి తెలుగుదేశం, భాజపా, జనసేన నాయకుల మద్దతు, ప్రజల ఆదరాభిమానాలతో అఖండ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. వారి గెలుపునకు అందరూ తమ ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. అనంతరం పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రత్నాకర్ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ మరియు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారి నీ దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థప్రసాదములు అందజేశారు. ఆలయంలోని గోశాల వద్దకు వెళ్లి గోమాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిళ్లపాటి కృష్ణ కుమార్, శ్రీధరాల సోమరాజు, కంద్రగుల కృష్ణ అప్పారావు, మళ్ల రమణ బాబు,గ్రంధి మాణిక్యం, కొత్త గోపాలకృష్ణ, సూరే సతీష్, అన్నం రాజశేఖర్, కోరుబిల్లి ఆరుద్ర, పి ఎస్ కే నాయుడు, రీబాక ఇంద్ర కుమార్, పూసర్ల రాజా, తాటికొండ జీవన్, వినకోట బుచ్చిరాజు, శ్రీధరాల సూర్యనారాయణ, 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి నీలబాబు, ఆడారి రవి కుమార్, తెదేపా, భాజపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా భరత్ కుమార్ నామినేషన్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మలసాల భరత్ కుమార్ నామినేషన్ కార్యక్రమం బుధవారం కోలాహలంగా జరిగింది . బుధవారం ఉదయం స్థానిక రింగురోడ్డు లో గల అనకాపల్లి పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా రింగ్ రోడ్డు జంక్షన్, మెయిన్ రోడ్డు నెహ్రూ చౌక్ జంక్షన్ మీదుగా గుండాల జంక్షన్ రిటర్నింగ్ అధికారి. కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి నియోజక వర్గం నుంచి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడిముత్యాల నాయుడు ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, భరత్ తో పాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా జరిగిన భారీ ర్యాలీలో బొడ్డేడ కాశీవిశ్వనాధం, డాక్టర్ కె. విష్ణుమూర్తి, జెడ్పీ వైస్ చైర్మన్ భీశెట్టి వెంకటసత్యవతి, వైసిపి పట్టణ శాఖ అధ్యక్షుడు జానకిరామరాజు, పార్టీ నాయకులు కొణతాల మురళీకృష్ణ సూరిశెట్టి రమణ అప్పారావు జాజుల రమేష్ పలకా రాము, కే యం నాయుడు ఆళ్ల నాగేశ్వరరావు కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నియోజక వర్గంలో గల వివిధ గ్రామాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, వైసీపీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఐకమత్యంగా పని చేస్తేనే తూర్పులో వైసిపి గెలుపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అందరినీ కలుపుకుంటేనే తూర్పు నియోజక వర్గంలో వైసిపి గెలుపు సాధ్య మవుతుంది అని వైసీపీ సీనియర్ నాయకుడు, ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు.

తూర్పు నియోజకవర్గం లో రానున్న ఎన్నికల్లో వైసీపీ ని మరింత బలోపేతం చేసే దిశగా తాము చేపట్టబోయే కార్యక్రమాలు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం ఆరిలోవ లో గల ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం లో కొన్ని భవిష్యత్ ప్రణాళికలు తెలియజేశారు. పార్టీ అధిష్ఠాన వర్గం తన బాధ అర్థం చేసుకోవాలి అని కోరారు. వైసిపి కార్యక్రమాలకు తనను ఎందుకు పిలవడం లేదు అంటే, కంచర్ల వస్తె జై కంచర్ల అని వెనుక వచ్చే వ్యక్తులు జై కంచర్ల అంటూ నినాదాలు చేస్తున్నారు అందువల్ల ఎమ్మెల్యే అభ్యర్థి పేరు వినిపించడం లేదని వైసిపి వర్గాలు చెబుతున్నాయి అన్నారు. అంతిమంగా తాను మీకే కదా జై కొడతాను అని స్పష్టం చేశారు. పార్టీ ని ముందుకు తీసుకు వెళ్ళాలి అని తాను కృషి చేస్తుంటే, పార్టీలో కొందరు తాను వెనుకడుగు వేసేలా చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వస్తె తన వల్ల పార్టీకి నష్టం ఏమయినా కలుగుతుందా అని ఆయన ప్రశ్నించారు. పిలవని పేరంటానికి వెళ్ళడం బాగోదు అన్నారు. పార్టీ పటిస్తానికి కృషి చేస్తా అంటే వొప్పుకోవడం లేదు. జగన్ కి మంచి ఆదరణ వుంది అని పేర్కొన్నారు. తూర్పు నియోజక వర్గం సీటు గెలిచి సీ ఏం జగన్ కు కానుక ఇవ్వాలని వుంది. ఏం వీ వీ, కార్పొరేటర్ల పరిస్తి తులు గమనించాలి. కలిసి కట్టుగా పనిచేస్తేనే తూర్పులో వైసిపి జెండా ఎగురుతుంది అన్నారు. వైసిపి లో చేరిన మొదటి రోజే ముఖ్యమంత్రి జగన్ కు కూడా తాను ఇదే చెప్పాను.

పార్టీ లో కొందరి వైఖరి వైసిపి విశాఖ ఏం పి అభ్యర్థి ఝాన్సి గెలుపు మీద కూడా ప్రభావం పడుతుంది అన్నారు. ఝాన్సి నాన్ లోకల్ అని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు అని, ఆమె విశాఖలో స్థానిక అభ్యర్థి అని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర వలస ప్రజలు అంతా ఝాన్సికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కంచర్ల వైసిపి లోకి వస్తె పార్టీ పటిష్ఠం అవుతుంది మొదట్లో అన్నారు. అమర్ హత్య కేసులో నిందితురాలైన రాలు అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేయడం పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించడం అని పార్టీ వర్గాలు ఫిర్యాదు చేస్తున్నాయి అనగా తప్పు చేస్తే ఏ పార్టీ వారయినా ఎవరినైనా శిక్షించాలి అని స్పష్టం చేశారు. జగన్ అమలు చేసిన పథకాలు బాగుండడం వల్లనే తాను వైసిపి లో చేరాను అని తెలిపారు.

మీడియా సమావేశంలో స్థానిక వైసిపి నేతలు చిన్నా, పార్వల్లి రామా రావు, శ్రీనివాస్, వాసు, రెహమాన్, సుధీర్ కే.శ్రీను, చెవ్వేటి రమణమ్మ, రమణ, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ఇంఛార్జి డి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# గజరాజు పై ఓటు... గిరిజన ప్రాంతాభివృద్ధికి చోటు.

## బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి అప్పారావు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** బహుజన సమాజ్ పార్టీ గుర్తు అయిన గజరాజు (ఏనుగు) పై ఓటు మన్య ప్రాంత అభివృద్ధికి చోటు అని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గ అభ్యర్థి సుర్ల అప్పారావు అన్నారు. బుధవారం చింతపల్లి వారపు సంతలో జోరుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చింతపల్లి వాసినైన తాను పాడేరు నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు ఏనుగు అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలు హక్కులు పటిష్టంగా అమలు కావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. గిరిజన చట్టాలు హక్కులపై గిరిజనుల వానిని చట్టసభలలో వినిపించే అభ్యర్థులను గెలిపించుకోకుంటే పోరాడి సాధించుకున్న హక్కులు ,చట్టాలు నిర్వీర్యమై భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం లేకపోలేదని, అందుకే బహుజనుల కోసం పోరాడే బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు గజరాజు (ఏనుగు) గుర్తు పై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి తనను ఆశీర్వదించాలని ప్రచారం సందర్భంగా ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# పెందుర్తిలో పంచకర్ల నామినేషన్ కి భారీ ర్యాలీ





**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్డీఏ కూటమి పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంచకర్ల రమేష్ బాబు బుధవారం ఉదయం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన, టిడిపి, బిజెపి పార్టీలకు చెందిన వేలాదిమంది నాయకులు కార్యకర్తలు తరలివచ్చారు. పెందుర్తి అర్బన్ తోపాటు సబ్బవరం పరవాడ మండలాల నుండి వందలాది వాహనాలతో మహిళలు యువకులు పాల్గొన్నారు. పంచకర్ల నామినేషన్ సందర్భంగా పెందుర్తి కూడలి నుండి వేపగుంట వరకు రోడ్డుకిరువైపులా జనం బారులు తీరారు. ఎక్కడ చూసినా జన సందోహం కనిపించింది. వేపగుంట కూడలి నుండి ప్రారంభమైన ర్యాలీ పురుషోత్తపురం సుజాతనగర్ చిన్నముషిడివాడ మీదుగా చేరుకుంది.

ఈ కార్యక్రమంలో హైపర్ ఆది ఆకర్షణ గా నిలిచాడు. అభ్యర్థి రమేష్ బాబు తో పాటు తెలుగుదేశం విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ నాయుడు, నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు, కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు సేనాపతి వసంత్ శంకర్రావు రాపర్తి కన్నా పీల శ్రీనివాసరావు ముల్లి ముత్యాల నాయుడు మూడు పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

# యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2024 కోసం 50 మంది బాక్సర్లనే ఎంపిక చేసిన బిఎఫ్ఐ



**న్యూఢిల్లీ:** కజకిస్తాన్‌లోని అస్తానాలో జరగనున్న ఏఎస్‌బీసీ ఆసియన్ యు22 & యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 2024లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఒలింపిక్ బౌండ్ ప్రీతి (54 కిలోలు) సహా 50 మంది బాక్సర్‌లను భారత బాక్సింగ్ సమాఖ్య ఎంపిక చేసింది. ఏప్రిల్ 27 నుండి మే 7 వరకు.

2022 ఆసియా క్రీడల్లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న తర్వాత ప్యారిస్ ఒలింపిక్ కోటాను దక్కించుకున్న ప్రీతి, మాజీ యూత్ వరల్డ్ ఛాంపియన్ మరియు 2022 ఆసియా ఎలైట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ స్వర్ణ పతక విజేత అల్ఫియా పఠాన్ (81 కేజీలు)తో కలిసి యు-22 విభాగంలో భారత్‌కు నాయకత్వం వహిస్తుంది.

ప్రస్తుత యూత్ వరల్డ్ ఛాంపియన్లు దేవికా ఘోర్పడే (52 కేజీలు) మరియు విశ్వనాథ్ సురేష్ (48 కేజీలు), సీనియర్ జాతీయ ఛాంపియన్‌లు ప్రాచీ (63 కేజీలు), ఆకాష్ గూరా? (60 కేజీలు), జుగ్నూ (86 కేజీలు) కూడా అండర్-22 జట్టులో ఉన్నారు.

యు-22 & యూత్ పోటీలు రెండింటిలోనూ 25 మంది భారతీయ బాక్సర్లు పాల్గొంటారు, పురుషుల మరియు మహిళల విభాగంలో వరుసగా 13 మరియు 12 విభాగాలు ఉంటాయి.

యు-22 కేటగిరీకి ఏప్రిల్ 6 నుండి 10 వరకు ఆర్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ పూణెలో మరియు ఏప్రిల్ 12-15 వరకు యూత్ కేటగిరీకి ఎన్‌సిఓఈ రోహ్‌తక్‌లో బిఎఫ్ఐ నిర్వహించిన ట్రయల్స్‌లో వారి బలమైన ప్రదర్శన ఆధారంగా ఆటగాళ్లను ఎంపిక చేశారు.

"అత్యంత పోటీ ట్రయల్స్ ద్వారా దేశవ్యాప్తంగా బాక్సర్లు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్ ఈ యువ బాక్సర్‌లు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు మరియు ఆసియాలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన టోర్నమెంట్‌లలో అమూల్యమైన అంతర్జాతీయ గుర్తింపును పొందేందుకు ఒక ముఖ్యమైన అవకాశం. వారు దేశానికి కీర్తిని తెస్తారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను మరియు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ హేమంత కుమార్ కలితా అన్నారు.

ఆసియా యూత్ ఛాంపియన్ నికితా చంద్ (60 కేజీలు) తో పాటు యూత్ మహిళల విభాగంలో ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌లు నిషా (52 కేజీలు), ఆకాంక్ష (70 కేజీలు) దేశానికి సవాల్‌గా నిలిచారు.

మరోవైపు యూత్ పురుషుల విభాగంలో జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేతలు జతిన్ (57 కేజీలు), సాహిల్ (80 కేజీలు), హేమంత్ సాంగ్వాన్ (86 కేజీలు) పాల్గొననున్నారు.

ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో 24 కంటే ఎక్కువ దేశాల నుండి 400-ప్లస్ బాక్సర్లు 25 వెయిట్ కేటగిరీలలో పతకాల కోసం పోరాడుతారు.

ఈ చర్య ఆసియా బాక్సింగ్ కాన్ఫెడరేషన్ యూట్యూబ్ ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది.

**యూత్ స్క్వాడ్:**

**పురుషులు:** బ్రిజేష్ టామ్టా (48 కేజీలు), ఆర్యన్ (51 కేజీలు), జితేశ్ (54 కేజీలు), జతిన్ (57 కేజీలు), సాగర్ జఖర్ (60 కేజీలు), యశ్వర్ధన్ సింగ్ (63.5 కేజీలు), సుమిత్ (67 కేజీలు), ప్రియాంషు (71 కేజీలు), రాహుల్ కుందు (75 కేజీలు). ), సాహిల్ (80 కేజీలు), హేమంత్ సాంగ్వాన్ (86 కేజీలు), ఆర్యన్ (92 కేజీలు), లక్షయ్ రాఠీ (౦92 కేజీలు).

**మహిళలు:** అన్ను (48 కేజీలు), లక్ష్మి (50 కేజీలు), నిషా (52 కేజీలు), తమన్నా (54 కేజీలు), యాత్రి పటేల్ (57 కేజీలు), నికితా చంద్ (60 కేజీలు), శ్రుతి సాఠే (63 కేజీలు), పార్థవీ గ్రేవాల్ (66 కేజీలు), ఆకాంక్ష ఫలాస్వాల్ (70 కేజీలు) ), రుద్రిక (75 కేజీలు), ఖుషీ పూనియా (81 కేజీలు), నిరరాబనా (౦81 కేజీలు).

**యు 22 స్క్వాడ్:**

**పురుషులు:** విశ్వనాథ్ సురేష్ (48 కేజీలు), జదుమణి సింగ్ ఎం (51 కేజీలు), ఆశిష్ (54 కేజీలు), నిఖిల్ (57 కేజీలు), ఆకాష్ గూరా? (60 కేజీలు), అజయ్ కుమార్ (63.5 కేజీలు), ప్రీత్ మాలిక్ (67 కేజీలు), అంకుష్ (71 కేజీలు), కునాల్ (75 కేజీలు), ధృవ్ సింగ్ (80 కేజీలు), జుగ్నూ (86 కేజీలు), యువరాజ్ (92 కేజీలు), రిథమ్ (౦92 కేజీలు).

**మహిళలు:** గుడ్డి (48 కేజీలు), తమ్మన (50 కేజీలు), దేవిక ఘోర్పడే (52 కేజీలు), ప్రీతి (54 కేజీలు), పూనమ్ (57 కేజీలు), ప్రియాంక (60 కేజీలు), ప్రాచీ (63 కేజీలు), కాజల్ దేవి ఏ (66 కేజీలు), సనేహ (70 కేజీలు), ముస్కాన్ (75 కేజీలు), అల్ఫియా పఠాన్ (81 కేజీలు), రితిక (81౦ కేజీలు).

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676